

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV

STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా




సంపుటి - 06 | సంచిక 211 | ఎడిటర్ : బరిగెల శివ | శుక్రవారం 27, జూన్ 2025 | పేజీలు 8 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పజాజ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్





# కుల వివక్షతలో కొలమానం

ఎస్సీ వర్గీకరణ విభజనపై లాభం ఎవరికి

వర్గీకరణ పూర్తయిన అమలుకు నోచుకోని ఆచరణ

కుల ధ్రువీకరణ పత్రాల్లో వర్గీకరణ జాడ ఎక్కడ

ఉద్యోగాల పదోన్నతుల్లో ఎక్కడ ? కనిపించని వర్గీకరణ అంశం

ఉద్యోగ నియామకాల్లో నేటికీ అమలు కానీ వర్గీకరణ ఫలాలు

వర్గీకరణ అమలను పకడ్బందీగా అమలుపరచండి

ప్రభుత్వం తక్షణమే స్పందించి తగు న్యాయం చేయాలి

స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్ల వాటాను పక్కగా అమలుపరిచాలి : డాక్టర్ బరిగెల శివ

హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)

ఎస్సీ వర్గీకరణ అమలు జరిగి ఆమోదించబడినప్పటికీ ఆచరణలో ఇంకా జాప్యం జరుగుతుందని డాక్టర్ బరిగెల శివ గుర్తుకు చేశారు.ఎస్సీ వర్గీకరణ అమలుపరచబడిన ఫలాలను ఆయా వర్గీయులకు లాభం చేకూర్చడంలో ప్రభుత్వ అధికారులు కొలమానాలను కొలుస్తున్నట్లుగా ఇప్పటికీ ప్రదర్శించడం సిగ్గుకరం అన్నారు.ఎస్సీ వర్గీయులలో ఉన్నత చదువుల కోసం ప్రభుత్వ ఉద్యోగుల కోసం కష్టపడి చదువుకుంటూ కష్టపడి ఉద్యోగాలు సంపాదించుకోవాలనుకునే విద్యార్థిని విద్యార్థులకు కుల ధ్రువీకరణ ఆధార పత్రములు ప్రామాణికమై ఉంటుండగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నేటికీ ఏబిసి వర్గీకరణ కులధృవీకరణ పత్రాలలో వాటిని అమలుపరచకపోవడం విచిత్రంగా ఉందన్నారు.తెలంగాణ అసెంబ్లీలో స్వయంగా రాష్ట్ర ప్రభుత్వం క్యాబినెట్ ఆమోదం తెలిపి గవర్నర్ చే ఆమోదింపబడిన వర్గీకరణ రాజముద్ర వెలువడినప్పటికీ ప్రభుత్వ కార్యాలయాలలో ప్రధానంగా రెవెన్యూ కార్యాలయాలలో నేటికీ కుల ధ్రువీకరణ పత్రాలలో అన్యాయం జరుగుతుందని విద్యార్థులు తీవ్ర మనస్థాపాన్ని చెందుతుండడం ప్రభుత్వం గుర్తించాలన్నారు.రాష్ట్రంలో అనేకచోట్ల కుల ధ్రువీకరణ పత్రాలు జాప్యం జరుగుతుండగా పాత పద్ధతిలోనే ధ్రువ పత్రాలను మంజూరు చేస్తుండడం నేటికి ఎస్సీ వర్గీయులను - మిగతా 2లో..








డాక్టర్ బరిగెల శివ

జై భీమ్ సంస్థల ఫౌండర్, చైర్మన్

## ఆర్థిక క్రమశిక్షణ లేకుండా పాలన

చంద్రబాబు సర్కార్‌పై జగన్ విమర్శలు

అమరావతి,జూన్ 26(జై భీమ్ న్యూస్):



ఎపి సిఎం చంద్రబాబు నాయుడుకు ప్రభుత్వానికి ఆర్థిక క్రమశిక్షణ లేదని వైఎస్ అధినేత జగన్ మోహన్ రెడ్డి అన్నారు. చంద్రబాబు సర్కార్ మరోసారి రాజ్యాంగ ఉల్లంఘనపై మండిపడ్డారు. అడ్డగోలుగా రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తున్నారని ధ్వజమెత్తారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ..ఎపిఎమ్ డిసి ద్వారా మళ్లీ నిన్న కూడా బాండ్లు జారీ చేశారని, రూ.5, 556 కోట్లకు బాండ్ల జారీ ద్వారా అప్పులు చేశారని విమర్శించారు. గతంలోనే హై కోర్టు ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసిందని, అయినప్పటికీ ఎపిఎండిసి ద్వారా మళ్లీ అప్పులు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆర్ బిఐ నిబంధనల ప్రకారం ప్రైవేట్ వ్యక్తులు నేరుగా.. ప్రభుత్వ ఖజానా నుంచి నిధులు డ్రా చేయడానికి వీల్లేదని హెచ్చరించారు. కానీ చంద్రబాబు ప్రభుత్వం ప్రైవేట్ పార్టీలే.. నేరుగా నిధులు డ్రా చేసుకునేలా అవకాశం కల్పించిందని చెప్పారు. రూ. 9వేల కోట్ల అప్పుల కోసం ఎపిఎండిసికి చెందిన రూ.1,91,000 కోట్ల విలువైన గనులను తాకట్టు పెట్టడం దారుణమని, దీంతో ఎపిఎండిసిపై ఏడాదికి రూ.235 కోట్ల అదనపు భారం పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ డబ్బంతా ఎవరి జేబుల్లోకి వెళు_ందో బాబు చెప్పాలని జగన్ ప్రశ్నించారు.

## స్కూల్స్, కాలేజీల్లో డ్రగ్స్ దొరికితే యాజమాన్యాలదే బాధ్యత

ఫీజులు వసూళ్లే కాదు..పిల్లల నడవడిని కట్టడి చేయాల్సిందే

అవసరమైతే సైకాలజీ ప్రొఫెషనల్స్‌ను నియమించుకోవాలి

మదక ద్రవ్యాలను అరికట్టే సందర్భంలో కఠిన చర్యలు తప్పవు

డ్రగ్స్ వ్యతిరేక సదస్సులో సీఎం రేవంత్ రెడ్డి వెల్లడి



2

## పిల్లల వరకు చేరుతున్న డ్రగ్స్

చాక్లెట్లు, బిస్కట్ల రూపంలో సరఫరా

ఆందోళన వ్యక్తం చేసిన మంత్రి సీతక్క

2

## సీఎం రేవంత్ రెడ్డి అవినీతి చక్రవర్తి

పుస్తకం ప్రచురించి పంచుతాం

కేవలం 18 నెలల్లోనే రూ.2 లక్షల కోట్ల అప్పులు

తెచ్చిన అప్పులపై శ్వేతపత్రం విడుదల చేయాలి

పోలవరంలో భద్రాచలం మునుగుతున్న స్పందన ఏదీ

ఎమ్మెల్సీ కవిత ఘాటు విమర్శలు

వివరాలు 2లో



## రుద్ర ప్రయాగ్ జిల్లాలో ఘోర ప్రమాదం

అలకనందిలో పడ్డ టూరిస్ట్ బస్సు

నైనిటాల్, జూన్ 26(జై భీమ్ న్యూస్) :

ఉత్తరాఖండ్ రుద్ర ప్రయాగ్ జిల్లాలో ఘోర ప్రమాదం చోటు చేసుకుంది. గురువారం ఉదయం ప్రయాణికులతో వెళ్తున్న బస్సు ప్రమాదవశాత్తూ అలకనంద నదిలో పడిపోయింది. ఈ ఘటనలో ఒకరు మరణించగా.. మరో 11 మంది గల్లంతయ్యారు. ఈ ప్రమాదంపై సమాచారం అందుకున్న వెంటనే జిల్లా అధికారులు, పోలీసులతోపాటు రాష్ట్ర విపత్తు నిర్వహణ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ఆ క్రమంలో ఏడుగురు ప్రయాణికులను రక్షించారు. ఈ ప్రమాదం జరిగిన సమయంలో బస్సులో మొత్తం 18 మంది ప్రయాణికులున్నారని అధికారులు తెలిపారు. గల్లంతైన వారి కోసం గాలింపు చర్యలు ముమ్మరం చేశామన్నారు. అందుకోసం గజ ఈతగాళ్లను రంగంలోకి దింపామని పేర్కొన్నారు. అయితే ప్రమాద సమయంలో బస్సు వేగంగా వెళ్తోందని, డ్రైవర్ నియంత్రణ కోల్పోవడం వల్లే ఈ ప్రమాదం జరిగినట్లు తమ ప్రాథమిక విచారణలో వెల్లడైందని పోలీసులు తెలిపారు. మరోవైపు నదిలో నీటి ప్రవాహం వేగంగా ఉండడంతో సహాయక చర్యలకు ఆటంకం ఏర్పడుతోంది.

# కుల వివక్షతలో కొలమానం

మొదటి పేజీ తరువాయి

కలిచివేస్తుందన్నారు.ఎంతో వెనుకబడిన జాతీయుల మధ్యా ఇంకా వివక్షతను పెంచడం కోసం ప్రభుత్వ అధికారులే ప్రయత్నాలు చేస్తుంటే సామాన్య కులస్తులు ఎవరికి చెప్పుకోవాలన్నారు.ప్రభుత్వం విధించిన అంశాలను తూచా తప్పకుండా అమలు పరచాల్సిన బాధ్యత ప్రభుత్వ అధికారులపై లేదా అని సూటిగా అడిగారు.లిఖించిన అక్షరాలతో అసెంబ్లీ రికార్డులలో రాయబడిన ఎస్సీ వర్గీకరణ అమలు నేటికి చాలా వెనుకబాటుతనంలో ఉందన్నారు.నామమాత్రానికే రిజర్వేషన్ అమలుపరిచినట్లు వ్యవస్థల తీరు నడుస్తుందన్నారు.నామినేటెడ్ పదవులలో నామరూపం కనిపించని ఎస్సీ వర్గీకరణ అమలను ఇకనైనా బలపరచడం కోసం ప్రభుత్వం దృష్టి సారిదించాలన్నారు.అధికారుల పదోన్నతుల్లో వర్గీకరణ అంశమే లేదన్నారు.మంత్రి పదవుల్లో జనాభా లెక్కల ఆధారంగా అన్యాయం జరిగినప్పటికి ఒక్క మంత్రి పదవితో సరిపెట్టుకున్నామన్నారు.వెనుకబడిన జాతిని అభివృద్ధి పరిచే విధానం ఇదేనా అంటూ నిలదీశారు.అన్ని సీఎం రేవంత్ రెడ్డి ఒకరే చూసుకోవాలంటే తలనొప్పి కాదా అంటూ అధికారులను సూటిగా ప్రశ్నించారు.ప్రభుత్వం అమలుపరిచిన విధానాన్ని ప్రజలకు అభివృద్ధి ఫలాల రూపంలో అందించడానికి కూడా ప్రభుత్వ అధికారులు ఇంతటి అసమర్థతను ప్రదర్శిస్తున్నారు అంటే దాని వెనుకాల కుట్రలు జరుగుతున్నాయని భావించాల్సి వస్తుందన్నారు.ఎవరి వాటాలు వాళ్లకు కేటాయించడానికి ప్రభుత్వ అధికారులకు జరిగే నష్టమేందో బయట పెట్టాలన్నారు.ప్రతి అంశాన్ని సాగదీస్తూ జాప్యం చేసుకుంటూ వెళ్తే ప్రభుత్వానికి నష్టం జరగదా అంటూ గుర్తుకు చేశారు.తెలుగు రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్ విభజన జరిగిన తర్వాత రాష్ట్రాలుగా విడిపోయిన ప్రజల మధ్య నేటికీ ఆదరాభిమానాలు లోపిస్తున్నాయని పలు విధములైన సంఘటనలు వెల్లడిస్తున్నప్పటికిని రాజకీయ నాయకులు మాత్రం అంతా కలిసికట్టుగా సత్సంబంధాలను కొనసాగించడం నేటి రాజకీయాలలో స్పష్టంగా చూస్తున్నామన్నారు.అదే మాదిరిగా ఎస్సీ వర్గీకరణ అమలుపరచబడినప్పటికిని రాజకీయ నాయకులంతా కలిసికట్టుగా అభివృద్ధి చెందుతున్నారు తప్ప కిందిస్థాయి ప్రజలను పట్టించుకోవడంలో పూర్తిగా విఫలమవుతున్నారన్నారు.ఎటు చూసినా గతంలో ఎక్కువగా నష్టపోయిన తొమ్మిది శాతం కలిగిన ఎస్సీ వర్గీయులు నేటికీ నష్టపోతున్నారని ముందు ఇంకా నష్టపోవాల్సిన పరిస్థితులు ఏర్పడక తప్పదన్నారు.రాజకీయ పలుకుబడితో ఒక సామాజిక వర్గానికి పెద్ద పీట వేస్తూ మరో సామాజిక వర్గానికి అన్యాయం చేయడం అది కూడా వర్గీకరణ పూర్తయి అమలు జరిగి ఆచరణలో కొనసాగించాల్సిన సందర్భంలో అడ్డు పుల్లలు వేస్తూ అడ్డంకాలు సృష్టిస్తూ మార్గ మధ్యలో సమస్యలు రేపుతూ ప్రజల మధ్య ఇంకా రాగద్వేషాలని పెంచి రాజకీయ లబ్ధి పొందాలనుకోవడం వివరించాలని మోసమన్నారు.ఎస్సీ వర్గీకరణ పూర్తయినప్పటికిని ఎవరి రిజర్వేషన్ల వాటాలు వాళ్లకు పంచుతూ న్యాయం చేయడంలో ప్రభుత్వాల ఆలోచన ఉన్నతాధికారుల ఆలోచన రాజకీయ నాయకుల ఆలోచన ఏ విధంగా ఉంటుందో తెలియదు గానీ ప్రజలు మాత్రం ఎస్సీ వర్గీకరణ పేరుమీద నేటికీ అన్యాయాన్ని అనుభవిస్తూనే ఉన్నారన్నారన్నారు.సంబరాలలో మునిగి తేలడం కాదు త్వరితగతిన తగిన న్యాయం జరిగే విధంగా వర్గీకరణ ఉద్యమ నేతలు ప్రభుత్వానికి సూచించాలన్నారు.ఎన్నిసార్లు అడిగినా ఎన్ని ఉద్యమాలు చేసిన ఎన్ని పోరాటాలు చేసిన చివరకు ఫలితం మాత్రం రాజకీయ బలం ఉన్నోళ్ళకే దక్కుతుందని అసెంబ్లీ సాక్షిగా అమలుపరచబడిన ఎస్సీ వర్గీకరణ బలనిరూపణకు బలైపోతూ అమలుకు నోచుకోని ఆచరణతో ఇంకా అణచివేయబడుతూనే ఉందన్నారు.కాలం గడుస్తున్నప్పటికీ ప్రభుత్వం అధికారులను కఠినంగా ఆదేశిస్తే తప్ప ఎస్సీ వర్గీకరణములు పకడ్బందీగా కొనసాగించబడే ఆస్కారం కనిపించడం లేదన్నారు.విజయం సంబరంలో మునిగి తేలడం కన్నా వర్గీకరణ అమలులో జరుగుతున్న లోపాలను సవరించుకుంటూ ఆచరణకు తగిన న్యాయం జరిగించబడే విధంగా సంపూర్తిగా బాధ్యతను కొనసాగించాలన్నారు.ప్రభుత్వం కల్పించే ఫలాల్లో కూడా అడిగి కొట్లాడు తెచ్చుకున్నాక అధికారుల గొప్పతనం ఏముంటుందన్నారు.కొంతమంది రాజకీయ నాయకులు వాళ్ల స్వార్థ ప్రయోజనాల కోసం వర్గీకరణ అంశాన్ని ఇంకా అణచివేస్తామని చూస్తే చరిత్ర హీనులు అవ్వక తప్పదన్నారు.అధికారులారా తస్మాత్ జాగ్రత్త అంటూ హెచ్చరిస్తూ ఎస్సి వర్గీకరణ అమలను తక్షణమే రిజర్వేషన్ల శాతాల ప్రకారం హక్కులు కల్పిస్తూ ఏబీసీ వర్గీయులుగా విభజింపబడిన వాళ్లందరికీ అండగా నిలుస్తూ అన్ని విధాల సహకరించాలని కోరుతూ తద్వారా ప్రభుత్వాధికారుల నిజాయితీని నిరూపించాలన్నారు.పొరపాటున స్థానిక సంస్థల ఎన్నికల ముందు ఎస్సీ వర్గీకరణ అమలుపై ఉద్యమాలు కొనసాగించబడినట్లైతే గ్రామస్థాయిలో ప్రభుత్వానికి నష్టం జరిగే ఆస్కారం ఉందన్నారు.ప్రభుత్వం అమలుపరిచిన అంశాన్ని కూడా ఇంతటి రాద్ధాంతం చేస్తుండడం దేనికొరకో ప్రజాస్వామ్యవాదులు ఎస్సీ వర్గీయులు పసిగట్టాలన్నారు.

# స్కూల్స్, కాలేజీల్లో డ్రగ్స్ దొరికితే యాజమాన్యాలదే బాధ్యత





**ఫీజులు వసూళ్లే కాదు..పిల్లల నడవడిని కట్టడి చేయాల్సిందే**

**అవసరమైతే సైకాలజీ ప్రొఫెషనల్స్‌ను నియమించుకోవాలి**

**మదక ద్రవ్యాలను అరికట్టే సందర్భంలో కఠిన చర్యలు తప్పవు**

**డ్రగ్స్ వ్యతిరేక సదస్సులో సీఎం రేవంత్ రెడ్డి వెల్లడి**

**హైదరాబాద్,జూన్26(జై భీమ్ న్యూస్) :**

స్కూల్స్, కాలేజీల్లో మాదక ద్రవ్యాలు దొరికితే అది టీచర్లదే బాధ్యత అని.. పర్యవేక్షించాల్సిన బాధ్యత యాజమాన్యాలదేనని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. విద్యాసంస్థల్లో డ్రగ్స్ దొరికితే యాజమాన్యాలపై కూడా కేసులు పెట్టండని ఆదేశిస్తున్నానని సీఎం రేవంత్ అన్నారు. ఫీజులు తీసుకుంటాం.. బాధ్యత తీసుకోం అంటే కుదరదని హెచ్చరించారు. బిహేవియరల్ ఛేంజెస్ గురించి చెప్పే సైకాలజీ ప్రొఫెషనల్స్ ను నియమించుకోవాలని విద్యాసంస్థల యాజమాన్యాలకు సూచించారు. పిల్లల వ్యవహార శైలిలో మార్పును గమనించాల్సిన బాధ్యత టీచర్లది, యాజమాన్యాలదేనని అన్నారు. శిల్పకళా వేదికలో యాంటీ నార్కోటిక్స్ బ్యూరో ఆధ్వర్యంలో జరుగుతున్న అంతర్జాతీయ యాంటీ డ్రగ్ , ఇల్లీగల్ ట్రాఫికింగ్ డే అవగాహన కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. డ్రగ్స్, గంజాయి గురించి టోల్ ఫ్రీ నెంబర్ కు సమాచారం ఇస్తే.. కట్టడి చేస్తామని అన్నారు. స్కూల్స్, కాలేజీల్లో కూడా అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. స్కూల్స్, కాలేజీల ముందు గంజాయి చాక్లెట్స్ అమ్మినట్లు తెలిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని అన్నారు. హైదరాబాద్ టార్గెట్ న్యూయార్క్ అని.. బెంగళూర్, ముంబై, ఢిల్లీ కాదని అన్నారు. తెలంగాణలో 68 శాతం జనాభా యువత అని.. యువతకు స్కిల్స్ పెంపొందించేందుకు శిక్షణ ఇస్తే న్యూయార్క్ తో పోటీ పడగలమని అన్నారు. మాదక ద్రవ్య రహిత సురక్షితమైన సమాజ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరూ నడుం బిగించాలని సీఎం రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. యువతను ఆరోగ్యకరమైన ఉజ్వల భవిష్యత్తు వైపు నడిపించడమే లక్ష్యంగా కలిసి పని చేద్దామని 'కోరారు. డ్రగ్ ఫ్రీ తెలంగాణ సంకల్పానికి ప్రతి ఒక్కరూ అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. ఐటీ, ఫార్మా హబ్‌గా ఉన్న తెలంగాణ.. గంజాయి, డ్రగ్స్ హబ్‌గా మారితే మనందరం విఫలమైనట్టేనని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. తెలంగాణ గడ్డపై గంజాయి, డ్రగ్స్ వైపు చూస్తే వారి వెన్ను విరుస్తామని ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన మరుక్షణమే స్పష్టంగా చెప్పానని ఈ సందర్భంగా గుర్తు చేశారు. 'తెలంగాణ అంటే ఉద్యమాలు.. పోరాటాల గడ్డ. ఉద్యమాల గడ్డ డ్రగ్స్‌కు అడ్డాగా మారితే అవమానకరం. పాఠశాలల నుంచి యూనివర్సిటీల వరకు విద్యార్థులపై డ్రగ్స్ ప్రభావం పడింది. డ్రగ్స్ మహమ్మారికి బలవుతున్నారు. యువత గంజాయి, డ్రగ్స్‌కు బానిసలైతే దేశం మనుగడకే ప్రమాదం. ఒక దేశాన్ని దెబ్బతీయడానికి శత్రుదేశాలు ఏ మార్గాన్ని ఎంచుకుంటాయో చెప్పలేం. కొన్ని దేశాలు కొవిడ్‌ను ఎంచుకోవచ్చు.. మరికొన్ని దేశాలు డ్రగ్స్‌ను ఎంచుకోవచ్చు. మదక ద్రవ్యాలు తరలించే వారు తెలంగాణ సరహహద్దులో అడుగు పెట్టాలంటే ఒకటికి వందసార్లు ఆలోచించుకునేలా చర్యలు ఉండాలని మంత్రివర్గ సహచరులు, పోలీసు ఉన్నతాధికారులకు ఆదేశాలిచ్చానని అన్నారు. యుద్ధం, సైనికులు అంటేనే.. పంజాబ్ గుర్తుకు వచ్చేది. అలాంటి పంజాబ్ ఇవాళ డ్రగ్స్ మహమ్మారి వలలో చిక్కుకుంది. డ్రగ్స్ నివారణలో తెలంగాణ దేశానికే ఆదర్శంగా నిలవాలి యువతను సరైన మార్గంలో పెట్టాలి, అభివృద్ధి పథంవైపు నడిపించాలని స్పోర్ట్స్ పాలసీ తీసుకొచ్చాం. 140 కోట్ల జనాభా ఉన్న దేశానికి ఒలింపిక్స్‌లో ఒక్క స్వర్ణపతకం రాకపోవటం గురించి ఆలోచించాం. యువతకు సాంకేతిక నైపుణ్యం అందించేందుకు యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేశాం. డ్రగ్స్ నిర్మూలన బాధ్యత పౌరులపై కూడా ఉంది. పిల్లల ప్రవర్తనను గమనించేందుకు ప్రత్యేకమైన సిబ్బందిని నియమించుకోవాలి. సబ్జెక్ట్, పీఈటీలను నియమించుకున్నట్టే బిహేవియర్ అబ్జర్వర్స్‌ను నియమించుకోవాలన్నారు. డ్రగ్స్ నివారణకు ప్రత్యేకంగా 'ఈగల్' అనే విభాగాన్ని ఏర్పాటు చేస్తున్నాం. గంజాయి పంట, సరఫరా, విక్రయంపై ఈగల్ టీమ్ ప్రత్యేక నిఘా పెడుతుంది' అని సీఎం తెలిపారు. సినీనటులు రామ్‌చరణ్, విజయ్‌దేవరకొండకు ఎంత బిజీ షెడ్యూల్ ఉన్నా.. యువతకు మంచి సందేశం ఇవ్వాలని, ఈ రాష్ట్రం దేశానికి ఆదర్శంగా నిలవాలని ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు' అని సీఎం అన్నారు. ఈ కార్యక్రమంలో నిర్మాత దిల్‌రాజు, ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, కోచ్ పుల్లెల గోపీచంద్, పలువురు ఉన్నతాధికారులు...తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసీల హక్కుల బాధ్యత మంత్రి సీతక్కదే

**అణచివేత నుంచి వారిని కాపాడాలి**

**మావోయిస్ట్ అధికార ప్రతినిధి జగన్ ప్రకటన**

**ములుగు,జూన్ 26(జై భీమ్ న్యూస్):**

ఆదివాసీ ప్రజల హక్కుల పరిరక్షణకు పూర్తి బాధ్యత మంత్రి సీతక్క వహించాలని మావోయిస్టు పార్టీ తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి జగన్ గురువారం ఒక లేఖలో పేర్కొన్నారు. ములుగు జిల్లాలోని ఆదివాసీ ప్రాంతాల్లో ఫారెస్టు అధికారులు, పోలీసులు ఆదివాసీలను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. తరతరాలుగా పోడు వ్యవసాయం చేసుకుంటున్న ప్రజలను అరెస్టులు, కేసుల బెదిరింపులతో గూడేలను ఖాళీ చేయించడానికి తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారని అన్నారు. ఆదివాసీ బిడ్డ, మాజీ నక్సలైట్‌గా ప్రాచుర్యంలో ఉన్న సీతక్క సొంత నియోజకవర్గంలో ఈ విధంగా జరగడం సిగ్గుచేటు, అవమానకరమని అన్నారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వంలో కీలక మంత్రిగా ఉన్న ధనసరి అనసూయ ఎందుకు ఆదివాసీల గురించి మాట్లాడడం లేదనేది అందరూ మాట్లాడుకుంటున్నారని తెలిపారు. భారత రాజ్యాంగంలోని 5వ షెడ్యూల్‌పై, 1996లో కాంగ్రెస్ పార్టీ తెచ్చిన పీసా చట్టంపై, 2006లో కాంగ్రెస్ పార్టీ తెచ్చిన ఎఫ్‌ఆర్‌ఏ, 1/70 చట్టాన్ని సీతక్క మరచిపోయిందా.. అని ప్రశ్నించారు. రాహుల్‌గాంధీ ఆదివాసీలు, భారత రాజ్యాంగం గురించి పదే పదే మాట్లాడుతున్నది రాష్ట్ర కాంగ్రెస్ నాయకులకు అర్థం కావడం లేదా అని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని ఆదివాసీ ప్రజల హక్కుల పరిరక్షణకు పూర్తి బాధ్యత సీతక్క వహించాలని మావోయిస్టు పార్టీ డిమాండ్ చేస్తుందని పేర్కొన్నారు. ప్రజలు, ప్రజాస్వామికవాదులు, బుద్ధిజీవులు కొన్ని వేల సంవత్సరాలుగా ఈ దేశ సందపను కాపాడుతున్న ఈ దేశ మూలవాసులైన ఆదివాసీలను కాపాడుకోవడం బాధ్యతగా తీసుకోవాలన్నారు. ఆదివాసీలు అడుగుతున్నది భారత రాజ్యాంగంలోని 5వ షెడ్యూల్ ప్రకారం గ్రామసభలు, నిర్ణయాధికారంతో అభివృద్ధిని కోరుకుంటున్నారని, అందరూ వారి హక్కుల అమలు కోసం అండగా ఉండాలని జగన్ ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు.

# సీఎం రేవంత్ రెడ్డి అవినీతి చక్రవర్తి

**పుస్తకం ప్రచురించి పంచుతాం**

**కేవలం 18 నెలల్లోనే రూ.2 లక్షల కోట్ల అప్పులు**

**తెచ్చిన అప్పులపై శ్వేతపత్రం విడుదల చేయాలి**

**పోలవరంలో భద్రాచలం మునుగుతున్న స్పందన ఏదీ**

**ఎమ్మెల్సీ కవిత ఘాటు విమర్శలు**

**హైదరాబాద్,జూన్ 26(జై భీమ్ న్యూస్):**

సీఎం రేవంత్ రెడ్డి అవినీతి చక్రవర్తి అని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వ అవినీతిపై త్వరలోనే పుస్తకం ప్రచురించి రాష్ట్రమంతా పంచుతామన్నారు. గురువారం తన నివాసంలో మీడియాతో మాట్లాడారు. గతంలో ఒక నాయకుడి కరప్షన్ పై పుస్తకం వేశారని.. రేవంత్ రెడ్డి.. అవినీతిలో చక్రవర్తి కాబట్టి ఆయన అవినీతిపై పుస్తకంలో సమగ్రంగా వివరిస్తామన్నారు. కేవలం 18 నెలల్లోనే రూ.2 లక్షల కోట్ల అప్పులు తెచ్చి కాంట్రాక్టర్లకు బిల్లులు ఇచ్చి రేవంత్ రెడ్డి కమిషన్లు మెక్కాడని ఆరోపించారు. కొత్తగా ఒక్క పథకం అమలు చేయకుండా, ఒక్క పింఛన్ మంజూరు చేయకుండా, పింఛన్లు పెంచకుండా, మహిళలకు నెలకు రూ.2,500 ఇవ్వకుండా అప్పు తెచ్చిన రూ.2 లక్షల కోట్లు ఏం చేశారని ప్రశ్నించారు. తెచ్చిన అప్పులపై శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కేసీఆర్ గారి పాలనలో క్రమశిక్షణతో లోన్లు రీ పేమెంట్ చేసి ఏ గ్రేడ్ రేటింగ్ లో ఉన్న తెలంగాణ రాష్ట్రంలో ఇరిగేషన్ ప్రాజెక్టుల కోసం రూరల్ ఎలక్ట్రిఫికేషన్ కార్పొరేషన్ (ఆర్ఈసీ) నుంచి తెచ్చిన లోన్లను రేవంత్ రెడ్డి ప్రభుత్వం సరైన సమయానికి తిరిగి చెల్లించడం లేదన్నారు. ఇన్ స్టాల్ మెంట్ల పేమెంట్ లో డిఫాల్ట్ స్టేజీకి రాష్టాన్ని తీసుకువచ్చారని.. అందుకు ఆర్ఈసీ రాసిన లేఖనే సాక్షమని అన్నారు. తాను ఆధారాలు లేకుండా ఒక్క మాట మాట్లాడనని.. పూర్తి ఆధారాలతోనే ఈ విషయాలు బయట పెడుతున్నానని చెప్పారు. ముఖ్యమంత్రి మాటకు ముందు కేసీఆర్ గారి చేసిన అప్పులు తిరిగి చెల్లించడానికే అప్పులు చేస్తున్నామని చెప్తున్నారని.. ఆయన చెప్పేవన్ని శుద్ధ అబద్దాలని ఆర్ఈసీ లేఖతో తేలిపోయిందన్నారు. కేసీఆర్ గారు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో అత్యంత ఆర్థిక క్రమశిక్షణతో వ్యవహరించారని తెలిపారు. ప్రాజెక్టులు, ఇతర మౌలిక సదుపాయాల కోసం తెచ్చిన అప్పులను క్రమం తప్పకుండా రీ పేమెంట్ చేశారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్ఈసీకి చెల్లించాల్సిన రూ.1,320 కోట్లను ఈనెల 28వ తేదీలోపు చెల్లించాలని లేఖ రాసిందని.. సమయానికి రీపేమెంట్ చేయకపోతే దివాళాగా పరిగణించాల్సి వస్తుందని కూడా హెచ్చరించిందని అన్నారు. కేసీఆర్ గారి హయాంలో ఎన్ని ప్రాజెక్టులు నిర్మించినా ఏ ఒక్క కాంట్రాక్టర్ కు మొబిలైజేషన్ అడ్వాన్సులు ఇవ్వలేదని.. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే మళ్లీ మొబిలైజేషన్ అడ్వాన్స్ ల సంస్కృతి మొదలైందన్నారు. కొడంగల్ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం అనే ప్రాజెక్టు కోసం మేఘా ఇంజనీరింగ్ సంస్థకు రూ.600 కోట్లు, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి చెందిన రాఘవ కన్ స్ట్రక్షన్స్ కు మరో రూ.600 కోట్ల అడ్వాన్స్ ఇచ్చారని తెలిపారు. చెంచా మట్టి కూడా తీయకుండా ఒక్క ప్రాజెక్టుకే రూ.1,200 కోట్ల ముందస్తు చెల్లింపులు చేయడంలో ఆంతర్యమేమిటో చెప్పాలని డిమాండ్ చేశారు. 2024 జూలై 6వ తేదీన ప్రజాభవన్ లో రేవంత్ రెడ్డితో సమావేశమైన తర్వాతే చంద్రబాబు నాయుడు పోలవరం ? బనకచర్ల లింక్ ప్రాజెక్టును తెరపైకి తెచ్చారని అన్నారు. 2016లో పోలవరం నుంచి బనకచర్ల లింక్ అనే ప్రాజెక్టు ప్రస్తావనే లేదన్నారు. రేవంత్ రెడ్డి తప్పుడు ప్రచారంతో కేసీఆర్ పై బురద చల్లాలని చూస్తున్నారని అన్నారు. కేసీఆర్ కలలో కూడా తెలంగాణకు నష్టం చేయరని అన్నారు. బనకచర్ల ప్రాజెక్టుతో ఒక్క ఎకరం కూడా కొత్త ఆయకట్టు లేదని ఆంధ్రా మేధావులు సైతం చెప్తున్నారని.. మేఘా ఇంజనీరింగ్ సంస్థకు లాభం చేయడానికే ఈ ప్రాజెక్టు చేపట్టారని అన్నారు. రేవంత్ రెడ్డి ఇప్పటికి కూడా పోలవరం ? బనకచర్లపై అపెక్స్ కౌన్సిల్ మీటింగ్ పెట్టాలని డిమాండ్ చేయడం లేదన్నారు. చంద్రబాబుకు వ్యతిరేకంగా మాట్లాడాలంటేనే రేవంత్ రెడ్డి భయపడుతున్నారని అన్నారు. చంద్రబాబుకు రేవంత్ రెడ్డి హైదరాబాద్ బిర్యానీ తినిపించి గోదావరి నీళ్లను గిఫ్ట్ ప్యాక్ గా ఇచ్చారని అన్నారు. ఆంధ్రా బిర్యానీ ఎట్లా ఉంటుందో గతంలోనే కేసీఆర్ చెప్పారని అన్నారు. పోలవరం ముంపు సమస్యను చర్చించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రగతి ఎజెండాలో చేర్చి చివరి నిమిషంలో చర్చను ఎత్తివేసిందని మండిపడ్డారు. భద్రాచల రాముడు పోలవరంలో మునుగుతున్నా తెలంగాణ నుంచి ఎన్నికైన 8 మంది బీజేపీ ఎంపీలు ఎందుకు నోరెత్తడం లేదని ప్రశ్నించారు. భద్రాచలం పట్టణాన్ని ఆనుకుని ఉన్న ఐదు గ్రామాలు వెంటనే తెలంగాణలో విలీనం చేయాలని డిమాండ్ చేశారు. పూణే మెట్రో రైల్ కు కేంద్ర కేబినెట్ లో రూ.3,500 కోట్లు ఇస్తూ నిర్ణయం తీసుకున్నారని.. హైదరాబాద్ మెట్రో రైల్ ప్రాజెక్టుకు ఎందుకు నిధులు ఇవ్వలేదని నిలదీశారు. రాష్ట్రం నుంచి ఎన్నికైన బీజేపీ ఎంపీలకు నిధులు తెచ్చే సత్తా లేదని మండిపడ్డారు.

# పిల్లల వరకు చేరుతున్న డ్రగ్స్

**చాక్లెట్లు, బిస్కట్ల రూపంలో సరఫరా**

**ఆందోళన వ్యక్తం చేసిన మంత్రి సీతక్క**

**ములుగు, జూన్26(జై భీమ్ న్యూస్) :**

తెలంగాణలో డ్రగ్స్ వ్యసనం రోజురోజుకూ పెరిగిపోతున్న నేపథ్యంలో, నేషనల్ ఆంటీ డ్రగ్స్ డే సందర్భంగా అవగాహన కార్యక్రమాన్ని జిల్లా పోలీస్ శాఖ చేపట్టింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి సీతక్క కీలక వ్యాఖ్యలు చేశారు. డ్రగ్స్ అనే వ్యాధి యువతను భయంకరంగా పీడిస్తోందని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. 'ఇది ఒకప్పుడు విదేశాల్లో మాత్రమే వినిపించే సమస్య. ఇప్పుడు మాత్రం స్కూళ్ల దాకా ప్రవేశించింది. చాక్లెట్లు, బిస్కెట్లు రూపంలో పిల్లలకు చేరుతోంది. ఇది అత్యంత భయంకరమైన పరిస్థితి,' అని సీతక్క అన్నారు. డ్రగ్స్‌ను వ్యాపారంగా మార్చిన కొంతమంది, లాభాల కోసం సమాజాన్ని మత్తులోకి లాగుతున్నారన్నారు. డ్రగ్స్‌కు బానిసలైన విద్యార్థులు, యువత తమ జీవితాలను నాశనం చేసుకుంటూ తల్లిదండ్రులకు బాధను మిగులుస్తున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. 'ఇలాంటి వారిని సొసైటీ కూడా తిరస్కరించే అవకాశం ఉంది. ఇది కేవలం వారి జీవితమే కాదు ? సమాజానికే ప్రమాదం' అని పేర్కొన్నారు. మత్తు పదార్థాల వాడకం మూలంగా చిన్నారులపై అత్యాచారాలు, వృద్ధులు ఆడపిల్లలపై రేపులు, హత్యలు వంటి దారుణాలు జరుగుతున్నాయని మంత్రి సీతక్క స్పష్టం చేశారు. 'ఇది నేరం మాత్రమే కాదు, మానవత్వాన్ని మరిచే స్థితి,' అని అన్నారు. ప్రభుత్వం డ్రగ్స్ నిర్మూలనకు కట్టుబడి ఉన్నదని పేర్కొంటూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో రాష్టాన్ని డ్రగ్స్ రహితంగా మార్చాలనే లక్ష్యంతో కార్యక్రమాలు జరుగుతున్నాయని చెప్పారు. 'ప్రతి ఒక్కరూ బాధ్యతగా మత్తుపదార్థాలను తిరస్కరించి, డ్రగ్స్ నిర్మూలన కోసం కృషి చేయాలి' అంటూ ఆమె విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆమె పోలీస్ శాఖకు, కార్యక్రమ నిర్వాహకులకు ధన్యవాదాలు తెలిపారు. డ్రగ్స్ వంటి ముప్పుల నుంచి సమాజాన్ని రక్షించాలంటే, ప్రభుత్వం మాత్రమే కాదు, ప్రతి పౌరుడి భాగస్వామ్యం అవసరమని అన్నారు.

## సంపాదకీయం

# స్థానిక ఎన్నికల్లో బిసి రిజర్వేషన్ల సమస్య !

స్థానిక ఎన్నికల నిర్వహణకు హైకోర్టు లైన్ క్లీయర్ చేయడంతో పాటు, డెడ్‌లైన్ కూడా విధించింది. మరోవైపు 42శాతం బిసి రిజర్వేషన్లు అమలు చేసే ఎన్నికలు నిర్వహించాలని బిఆర్ఎస్, బిజెపి డిమాండ్ చేస్తున్నాయి. కులగణన చేసి చరిత్ర సృష్టించామని, మోడీకి సవాల్ విసిరామని చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి బిసి రిజర్వేషన్ల అమలు అంత సులువు కాదు. స్థానిక ఎన్నికల్లో ఎలా అమలు చేస్తారన్నదానికి అసలు ప్రణాళిక ఉందా అన్న అనుమానాలు కలుగుతున్నాయి. కేంద్రం దీనికి ఆమోదం తెలిపితేనే ముందుకు సాగం సాధ్యం అవుతుంది. ఎన్నికలను 3 నెలల్‌ఓగా పూర్తి చేయాలని హైకోర్టు గడువు విధించడంతో బీసీ రిజర్వేషన్ల అమలుపై రాష్ట్ర సర్కారు కసరత్త చేయాల్సి ఉంది. ఎలా చేస్తే అడుగు ముందుకు పడుతుందో ఇప్పుడు సవాల్ కానుంది. కేంద్రాన్ని తిడుతూ పోతే సమస్య పరిష్కారం కాదు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం.. విద్య, ఉద్యోగాలు, స్థానిక సంస్థల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించే బిల్లులను ఉభయ సభల్లో ఆమోదించి, రాష్ట్రపతి ఆమోదం కోసం ఇప్పటికే పంపించింది. ప్రస్తుతం ఈ రెండు బిల్లులు అక్కడే పెండింగ్‌లో ఉన్నాయి. వీటిని ఆమోదింప చేయాలని ఢిల్లీలో ధర్నా కూడా నిర్వహించారు. కిషన్‌రెడ్డి ఒత్తిడి తేవాలని డిమాండ్ చేశారు. అయితే బిసి కులగణన అంతా తప్పుల తడకగా ఉందని బిజెపి వాదిస్తోంది. మరోవైపు కేంద్రం చేసే గణనకే చట్టబద్దత ఉంటుంది. ఈ క్రమంలో ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు లేదా పదేపదే ప్రకటించిన మేరకు రాష్ట్ర ప్రభుత్వమే 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చే అంశాన్ని ఎలా అమలు చేస్తారన్నది చూడాలి. ప్రస్తుతం ఎస్సీలకు 18, ఎస్టీలకు 10 శాతం రిజర్వేషన్లు అమలవుతున్నాయి. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ప్రకటిస్తే మొత్తం రిజర్వేషన్లు 70 శాతం చేరే అవకాశం ఉన్నది. ఎట్టి పరిస్థితుల్లోనూ రిజర్వేషన్లు 50 శాతం మించరాదని ఇప్పటికే సుప్రీంకోర్టు స్పష్టంచేసింది. అందువల్ల ప్రభుత్వ నిర్ణయాన్ని ఎవరైనా కోర్టుల్లో సవాల్ చేస్తే మొత్తం ఎన్నికల పక్రియ నిలిచిపోయే ప్రమాదం ఉన్నది. అలాంటప్పుడు కేంద్రం అంగీకరించకుండా 42శాతం రిజర్వేషన్లు సాధ్యం కాదు. అది కాకుంటే స్థానిక ఎన్నికల్లో రిజర్వేషన్లు కూడా సాధ్యం కావు. అందువల్ల పార్టీ పరంగా 42శాతం బిసి రిజర్వేషన్లు ఇస్తామనే ప్రకటన చేయడం మినహా మరోమార్గం లేదు. బిసి రిజర్వేషన్ల బిల్లులను పార్లమెంట్‌లో ఆమోదించి, 9వ షెడ్యూల్‌లో చేర్చడం ద్వారా తమిళనాడుకు కల్పించినట్లే తమకు రక్షణ కల్పించాలని కేంద్రాన్ని రాష్ట్ర ప్రభుత్వం కోరుతున్నది. కానీ కేంద్రం నుంచి ఇప్పటివరకూ ఎలాంటి స్పందన రాలేదు. మరోవైపు ఎట్టి పరిస్థితుల్లో రిజర్వేషన్లు 50 శాతం మించరాదనే సుప్రీంకోర్టు తీర్పు ఉన్నది. దీంతో కోర్టు తీర్పులు, రాజ్యాంగ నిబంధనలులాంటి అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకొని ముందుకెళ్లాల్సి ఉంది. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే బిల్లును గత మార్చిలోనే అసెంబ్లీ అమోదించింది. కానీ బీసీ రిజర్వేషన్ల పెంపు రాష్ట్ర పరిధిలో తీసుకునే నిర్ణయం కాకపోవడంతో గవర్నర్ ఆ బిల్లును రాష్ట్రపతి ఆమోదం కోసం పంపారు. ప్రస్తుతం ఇది రాష్ట్రపతి వద్ద పెండింగ్‌లో ఉంది. దీనిపై ఇప్పటివరకూ రాష్ట్రపతి ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. ఈ విషయంలో న్యాయ నిపుణులను సంప్రదించి, ఆచితూచి అడుగేయాలని భావిస్తున్నట్లుగా కనిపిస్తోంది. రాష్ట్రపతి వద్ద పెండింగ్‌లో ఉన్న బిల్లులను ఆమోదించేలా కేంద్రంపై ఒత్తిడి తేవడంపైనా ప్రభుత్వం ఆలోచించాల్సి ఉంది. అయితే రాజ్యాంగ పరంగా సాధ్యాసాధ్యాలను పరిశీలించిన తరవాతే రాష్ట్రపతి ఆఓదం తెలుపుతారు. కాబట్టి ఇలాంటి విషయాల్లో రాష్ట్రపతి కూడా న్యాయ సలహాకు పంపుతారు. స్థానిక ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ల అమలుకు నేరుగా రాష్ట్ర ప్రభుత్వమే జీవో ఇవ్వడం సాధ్యమువుతందా అన్న విషయం కూడా ప్రభుత్వం ఆలోచన చేయాలి. ఇలా చేయడం వల్ల వచ్చే న్యాయపరమైన చిక్కులపైనా ప్రభుత్వం ఆరా తీస్తున్నది. నిజానికి ఇప్పుడున్న పరిస్థితుల్లో అంటే ఈ మూడు నెలల్లో కేంద్రం నుంచి సానుకూల నిర్ణయం రాకపోవచ్చు. అందువల్ల పార్టీపరంగా బీసీలకు 42శాతం రిజర్వేషన్లు ఇచ్చి.. ఎన్నికలకు వెళ్లడమే ఉత్తమం. మరోవైపు హైకోర్టు తీర్పు తరవాత పంచాయితీ ఎన్నికలకు సంబంధించి ప్రభుత్వం సానుకూలంగానే ఉన్నట్లు కనిపిస్తోంది. ఎందుకంటే హైకోర్టు తీర్పు తర్వాత సీఎస్ రామకృష్ణారావును పంచాయతీరాజ్ శాఖ ఉన్నతాధికారులు కలిసి చర్చించారు. ఈ సందర్భంగా కోర్టు తీర్పులోని అంశాలను వివరించారు. రిజర్వేషన్లపై క్లారిటీ వస్తే.. వెంటనే ఎన్నికల పక్రియ ప్రారంభించేం దుకు సిద్ధంగా ఉన్నట్లు వెల్లడించారు. ఇదే విషయాన్ని సీఎం రేవంత్ రెడ్డికి సీఎస్ రామకృష్ణారావు వివరించినట్లు తెలిసింది. రిజర్వేషన్ల బిల్లుపై రాష్ట్రపతి నుంచి ఎలాంటి ఆమోదం రాకుంటే తమిళనాడు తరహాలో సుప్రీంకోర్టు మెట్లెక్కాలని కొందరు సూచించినట్లు సమాచారం. మరోవైపు తెలంగాణలో కులగణన, ఇక్కడి నుంచి వెళ్లిన రిజర్వేషన్ల బిల్లులపై కేంద్రం పెద్దగా స్పందించడం లేదు. సానుకూలతనూ వ్యక్తం చేయడం లేదు. ఈ నేపథ్యంలోనే కేంద్రం జనగణనతోపాటు కుల గణన చేపట్టాలని నిర్ణయించింది. ఈ క్రమంలో బీసీ రిజర్వేషన్ల బిల్లులకు రాష్ట్రపతి ఆమోదం లభిస్తుందా అన్న అనుమానాలు వ్యక్తమవుతు న్నాయి. సమగ్ర కులగణన సర్వే వివరాలు, అసెంబ్లీలో ఆమోదం పొందిన బీసీ బిల్లు ఆధారంగా నేరుగా బీసీలకు నేరుగా 42 శాతం రిజర్వేషన్లను ప్రకటిస్తే వచ్చే న్యాయపరమైన చిక్కుల నేపథ్యంలో.. ప్రభుత్వం ఏం చేస్తుందన్న చర్చ సాగుతోంది. ఓ రకంగా ఇది అంత సులవైన విషయం కాదు. ప్రభుత్వ పరిస్థితి కుడితిలో పడ్డ ఎలుకలా తయారయ్యింది.

# విభజన చట్టం మేరకు పెరగని అసెంబ్లీ సీట్లు

**పదేళ్లయినా నేటికీ అమలు కాని నిర్ణయం**
**జనాభా లెక్కల తరవాతే డీలిమిటేషన్ ఛాన్స్**

**న్యూఢిల్లీ,జూన్26(జై భీమ్ న్యూస్)):**

ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం-2014 ప్రకారం.. ఏపీ శాసనసభ స్థానాలను 175 నుంచి 225కు, తెలంగాణ అసెంబ్లీ స్థానాలను 119 నుంచి 153కు పెంచాల్సి ఉంది. ఈ మేరకు అప్పటి మన్మోహన్ సింగ్ ప్రభుత్వం హామీ కూడా ఇచ్చింది. అయితే విభజన హామీలన్నీ గాలికి పోయాయి. ఈ క్రమంలో ఇప్పుడు నియోజకవర్గాల పునర్విభజన కమిషన్ విభజన చట్టాన్ని పరిగణనలోకి తీసుకోవాల్సిన అవసరం ఉన్నది. దీనిపైనా చంద్రబాబు ఒత్తిడి చేసే అవకాశం లేకపోలేదు. అయితే జనాభా గణన జరిగే వరకు వేచి చూస్తారని అంటున్నారు. జనభా లెక్కలు తేలాక ఎలాంటూ డీ లిమిటేషన్ జరగవచ్చని అంటున్నారు. నియోజకవర్గాల పునర్విభజన సమగ్రంగా జరగాలంటే జనాభాతో పాటు అభివృద్ధి సూచికలు, ప్రాంతాల సరిహద్దులను కూడా తప్పనిసరిగా పరిగణనలోకి తీసుకోవాలి. నియోజక వర్గాల పునర్విభజన చేస్తే అన్ని ప్రాంతాలు, వర్గాల అభిప్రాయాలు తీసుకుంటే మంచిది. అయితే జనాభా ప్రాతిపదికన సీట్లు కేటాయిస్తే తమకు అన్యాయం జరుగుతుందని దక్షిణాది రాష్ట్రాలు గగ్గోలు పెడుతు న్నాయి. 1973లో వివిధ రాష్ట్రాలకు ఏ నిష్పత్తి ప్రకారం సీట్లను కేటాయించారో ఆ విధంగానే ఇప్పుడు కూడా అలాంటి నియమాలు, నిబంధనలను పాటించాలని కోరుకుంటున్నాయి. ఒకవేళ లోక్‌సభ సీట్లు పెంచాల్సివచ్చినా అదే నిష్పత్తితో అన్ని రాష్ట్రాలకు సమంగా వర్తింప చేయాలని కూడా అంటున్నాయి. జనగణన పూర్తయిన వెంటనే నియోజకవర్గాల పునర్విభజన పక్రియను చేపట్టాలి. లోక్‌సభ, శాసనసభల సీట్లకు సంబంధించి గ్రామీణ, నగర ప్రాంతాలను దృష్టిలో పెట్టుకోవాలి. నియోజకవర్గాల పునర్విభజన జరిగి, అందరికీ సమాన ప్రాతినిధ్యం కల్పించాలని సూచిస్తున్నాయి. అందుకు అనుగుణంగా ఇప్పటి నుంచే కేంద్రంలోని మోదీ సర్కార్ జాతీయ, ప్రాంతీయ పార్టీలతో సమాలోచనలు జరిపి వారి అభిప్రాయాలు కూడా తీసుకుంటే మంచిది. 1951 జనగణన లెక్కల ఆధారంగా మొదటిసారి డీలిమిటేషన్ పక్రియ జరిగింది. దేశంలో ఎన్నికల వ్యవస్థకు స్పష్టమైన రూపం తీసుకొచ్చేందుకుగాను మొదటి విడత కసరత్తు జరిగింది. ఆ తర్వాత 1961 జనగణన లెక్కల ఆధారంగా రెండోసారి డీలిమిటేషన్ పక్రియ జరిగింది. తద్వారా స్వాతంత్ర్యానంతరం మొదటి దశాబ్దంలో పెరిగిన జనాభా ప్రాతిపదికన నియోజకవర్గాలకు మరింత కచ్చితమైన రూపం తీసుకొచ్చారు. రెండో విడత నియోజకవర్గాల పునర్విభజన ద్వారా లోక్‌సభ స్థానాలను 494 నుంచి 522కు పెంచారు. అలాగే దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల శాసనసభల స్థానాలను 3,771గా నిర్ణయించారు. ఆ తర్వాత 1971 జనగణన ఆధారంగా 1973లో మూడో విడత నియోజకవర్గాల పునర్విభజన చేపట్టారు. ఈసారి లోక్‌సభ స్థానాలను 522 నుంచి 543కి పెంచి, అసెంబ్లీల స్థానాలను 3771 నుంచి 3,997గా ఖరారు చేశారు. అంతేకాకుండా 2001 వరకు లోక్‌సభ స్థానాలను యథాతథంగా ఉంచాలని 42వ రాజ్యాంగ సవరణ ద్వారా చేశారు. మళ్లీ మూడు దశాబ్దాల తర్వాత 2001 జనాభా లెక్కల ఆధారంగా 2002 డీలిమిటేషన్ చట్టాన్ని తీసుకొచ్చారు. కానీ, లోక్‌సభ స్థానాల సరిహద్దులను మాత్రమే మార్చి, సీట్ల సంఖ్యను మాత్రం యథాతథంగా కొనసాగించారు. అంతేకాదు, 2026 వరకు డీలిమిటేషన్ పక్రియ చేపట్టకూడదని కూడా నిర్ణయించారు. కొత్త రాష్ట్రాలు ఏర్పడినందున అసెంబ్లీ స్థానాలను మాత్రం 4,123కి పెంచారు. అలాగే 1971 జనగణన ఆధారంగా చేపట్టిన పునర్విభజనతో నిర్ణయించిన లోక్‌సభ సీట్ల సంఖ్య 2026 తర్వాత మొదటిసారి జరిగే జనగణన వరకు యథాతథంగా ఉండాలని 84వ రాజ్యాంగ సవరణ ద్వారా నిర్ణయించారు. ఇప్పుడు జనాభా ఆధారంగా లోక్‌సభ సీట్లు పెంచితే దక్షిణాది రాష్ట్రాల్లో తక్కువ సంఖ్యలో, ఉత్తరాది రాష్ట్రాల్లో ఎక్కువ సంఖ్యలో సీట్లు పెరిగే అవకాశం ఉన్నది. 2026లో జరిగే నియోజకవర్గాల పునర్విభజనలో ఈ అంశం వివాదాస్పదంగా మారే సూచనలూ కన్పిస్తున్నాయి. ఇప్పటికే దక్షిణాది రాష్ట్రాలకు చెందిన అనేక మంది రాజకీయ నాయకులు ఈ అంశంపై గళమెత్తుతున్నారు. 1973లో జరిగిన పునర్విభజన తరహాలోనే రాష్ట్రాలకు లోక్‌సభ సీట్ల సంఖ్యను కేటాయించాలని వారు వాదిస్తున్నారు.



# అర్బన్ ఫారెస్టుల అభివృద్ధికి కృషి

**పచ్చదనం కోసం ప్రత్యేక కార్యాచరణ**

**హైదరాబాద్,జూన్26(జై భీమ్ న్యూస్)):**

హైదరాబాద్ నగరం చుట్టూ ఉన్న అర్బన్ ఫారెస్ట్ బ్లాక్‌లను అభివృద్ధి చేస్తున్నారు. పచ్చదనంలో భాగంగా పార్కులకు మహర్దశ కలుగనుంది. హెచ్‌ఎండీఏ అర్బన్ ఫారెస్ట్ పార్కులు గా అభివృద్ధి చేయాలని నిర్ణయించారు. నగరం చుట్టూ వివిధ ప్రాంతాల్లో 189 అర్బన్ ఫారెస్ట్ బ్లాక్ లు ఉండగా, 45 బ్లాక్ లను పార్కులుగా అభివృద్ధి చేస్తున్నామని, వీటిలో 17 పార్కులు పూర్తయ్యాయని అధికారులు చెప్పారు. దశల వారీగా వీటిని అభివృద్ధి చేస్తామంటున్నారు. అర్బన్ ఫారెస్ట్?పార్కులను అభివృద్ధి చేయడం వల్ల ప్రజలకు విహార కేంద్రాలుగా ఉపయోగపడతాయని, ఫ్యామిలీతో వెళ్లి గడపడానికి అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నామని అధికారులు తెలిపారు. అలాగే నగరంలో పచ్చదనం పెంచడంపై హెచ్‌ఎండీఏ దృష్టి పెట్టింది. ముఖ్యంగా ఔటర్ రింగ్‌రోడ్, నేషనల్‌హైవేస్, ట్రిపుల్‌ఆర్‌వరకు ఆయా ప్రాంతాల్లో పచ్చదనాన్ని విస్తరించేందుకు ప్రణాలిక సిద్ధం చేసింది. త్వరలో నిర్వహించనున్న వనమహోత్సవంలో భాగంగా 4.5 కోట్ల మొక్కలు నాటాలని అర్బన్ ఫారెస్ట్రీ ఆఫీసర్లు ప్రణాళికలు సిద్దం చేస్తున్నారు. గతేడాది వనమహోత్సవం కింద 6.8 కోట్ల మొక్కలు నాటామని, ఇది మంచి ఫలితాలు ఇవ్వడంతో ఈసారి 4.5 కోట్ల మొక్కలు నాటాలని నిర్ణయించినట్టు చెబుతున్నారు. వన మహోత్సవం కోసం 42 హెచ్‌ఎండీఏ నర్సరీల్లో వివిధ రకాలకు చెందిన 5 కోట్ల మొక్కలు పెంచుతున్నట్టు తెలిపారు. మొక్కలు నాటడంతో పాటు పంపిణీ కార్యక్రమాల్లో బల్దియా, టీజీఐఐసీ, ఎఫ్డీసీ, మెట్రోరైల్ వంటి సంస్థలను భాగస్వామ్యం చేయనుంది. వన మహోత్సవం కోసం కోర్ అర్బన్ ఏరియాలతో పాటు హైదరాబాద్ చుట్టుపక్కల ప్రతి సంవత్సరం 5 నుంచి 6 కోట్ల మొక్కలను పెంచుతున్నట్టు హెచ్‌ఎండీఏ అర్బన్ ఫారెస్ట్రీ అధికారులు స్పష్టం చేశారు. ఇందులో స్థానిక జాతులతో పాటు, వివిధ రకాల పూలు, అటవీ మొక్కలు, పండ్ల మొక్కలు, నీడనిచ్చే మొక్కలు ఉన్నాయంటున్నారు. ఇండ్లలో పెంచుకునే పూల మొక్కలను కూడా పంపిణీ చేస్తామని తెలిపారు.

# కాంగ్రెస్ మెడకు బిసి రిజర్వేషన్ల ఉచ్చు

**అమలు చేయడం ఎలా అన్నదే ప్రధాన సమస్య**
**పార్టీపరంగా, ప్రభుత్వ పరంగా చర్చలు**

**హైదరాబాద్,జూన్26(జై భీమ్ న్యూస్):**

స్థానిక ఎన్నికలు మూడు నెలల్లోగా నిర్వహించాలన్న హైకోర్టు ఆదేశించడంతో బిసి రిజర్వేషన్లు లేకుండా ముందుకు వెళ్లడం కుదరని పనిగా కాంగ్రెస్‌లో చర్చ జరుగుతోంది. రిజర్వేషన్లపై విపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి. కుటగణన చేశామని గొప్పలు చెప్పుకున్న ప్రభుత్వానికి అమలు పెద్ద సవాల్ కానుంది. కేంద్రం అమలు చేయకుండా బిల్లుపై ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. పార్టీపరంగా రిజర్వేషన్లు ఇచ్చి ఎన్నికలకు వెళ్లడంపై రాష్ట్ర ప్రభుత్వం ఆశలు పెట్టుకున్నది. దీనిని మిగతా పార్టీలు ఎలా స్పందిస్తాయన్నది కూడా ముఖ్యమే. ఈ క్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి ఇప్పటికే అధికారులకు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో చర్చలు జరుపుతున్నారని సమచారం. కు ఈ మేరకు కాగ్రెస్ శ్రేణులు కూడా సంకేతాలిచ్చారు. మరోవైపు హైకోర్టు తీర్పును స్వాగతిస్తూ పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ కూడా ఇదే విషయాన్ని చెప్పారు. పార్టీపరంగా 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వడంపై త్వరలోనే పీసీసీ స్థాయిలో నిర్ణయం తీసుకుంటామని వెల్లడించారు. రిజర్వేషన్ల ఖరారుకు హైకోర్టును సర్కారు నెల రోజులు, ఆ తర్వాత ఎన్నికల నిర్వహణకు ఈసీ రెండు నెలల సమయం అడిగాయి. దీనిని దృష్టిలో ఉంచుకొనే స్థానిక ఎన్నికల నిర్వహణకు హైకోర్టు 3 నెలల గడువును నిర్దేశించింది. ఇచ్చిన మాట ప్రకారం నెల రోజుల్లో బీసీ రిజర్వేషన్లపై రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. కానీ బీసీ బిల్లులపై రాష్ట్రపతి నిర్ణయం రాకున్నా.. నేరుగా రిజర్వేషన్లు ప్రకటిస్తే కోర్టులు అడ్డుకున్నా.. నెలరోజుల గడువు మించిపోయే అవకాశం ఉన్నది. ఈ నేపథ్యంలో అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లి కేంద్రంపై ఒత్తిడి చేయడం, కాదనుకుంటే నేరుగా కాంగ్రెస్ పార్టీ పరంగా 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని అధికార పార్టీ భావిస్తున్నట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలిసింది. 22 నుంచి 23 శాతం చట్టపరంగా, మరో 20 శాతం పార్టీపరంగా జనరల్ స్థానాల్లో బీసీలకు సీట్లు కేటాయించాలని భావిస్తున్నట్లు సాచారం. 42 శాతం స్థానాలను బీసీలకు కేటాయిస్తే అనివార్యంగా మిగిలిన పార్టీలు కూడా బీసీలకు అదేస్థాయిలో రిజర్వేషన్లు ఇవ్వాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. తద్వారా తాము అనుకున్న లక్ష్యం నెరవేరుతుందని, తర్వాత కేంద్రంపై ఒత్తిడి కొనసాగించవచ్చనేది రాష్ట్ర ప్రభుత్వం ఆలోచనగా కనిపిస్తున్నది. అయితే ఇది ఎలా సాధ్యమన్నది కూడా ప్రశ్నే. పార్టీ కూడా దీనిపై కసరత్తు చేస్తున్నట్లు సమాచారం.

# వైద్యశాఖలో పలు పోస్టుల భర్తీ

**నోటిఫికేషన్ విడుదల చేసిన ప్రభుత్వం**

**హైదరాబాద్,జూన్ 26(జై భీమ్ న్యూస్):**

డెంటల్ అసిస్టెంట్ సర్జన్, స్పీచ్ పాథాలజిస్ట్ పోస్టుల భర్తీకి వైద్యారోగ్యశాఖ పచ్చజెండా ఊపింది. ఈ మేరకు రెండు నోటిఫికేషన్‌లను మెడికల్ అండ్ హెల్త్ సర్వీసెస్ రిక్రూట్‌మెంట్ బోర్డు విడుదల చేసింది. 48 డెంటల్ అసిస్టెంట్ సర్జన్, 4 స్పీచ్ పాథాలజిస్ట్ పోస్టులకు నోటిఫికేషన్ విడుదల చేసింది. స్పీచ్ పాథాలజిస్టు పోస్టులకు జులై 12 నుంచి 26 వరకు, డెంటల్ అసిస్టెంట్ సర్జన్ పోస్టులకు జులై 14 నుంచి 25 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొంది. మరింత సమాచారం కోసం బోర్డ్ వెబ్ సైట్‌లో చూడొచ్చని తెలిపింది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 18 నెలల్లోనే వైద్య ఆరోగ్య శాఖ లో 8వేలకు పైగా పోస్టులను భర్తీ చేసినట్టు వైద్య ఆరోగ్య శాఖ ప్రకటించింది. ల్యాబ్ టెక్నీషియన్, ఫార్మాసిస్ట్ వంటి మరో 6వేల పోస్టుల భర్తీ పక్రియ కొనసాగుతోందని పేర్కొంది. త్వరలోనే మెడికల్ కాలేజీల్లో అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ ఇవ్వనున్నట్టు తెలిపింది.

# వాగులో కొట్టుకుపోయిన యువకుడు

**ఆదిలాబాద్,జూన్ 26(జై భీమ్ న్యూస్):**

ఆదిలాబాద్ పట్టణ శివారు నిషాన్‌ఘాట్ సమీపంలోని వాగులో ఓ యువకుడు గల్లంతయ్యాడు. డాల్డా కాలనీకి చెందిన శేఖర్ చేపలు పట్టేందుకు వాగుకు వెళ్లాడు. ప్రమాదవశాత్తూ అతడు వరద ప్రవాహంలో చిక్కుకుపోయాడు. ఇది గమనించిన కొంతమంది అతడిని కాపాడేందుకు ప్రయత్నించారు. ఓ వ్యక్తి వాగులోకి వెళ్లి అతడిని బయటకు తీసుకురావడానికి యత్నించినా ఫలితం లేకపోయింది. వరద ప్రవాహంలో శేఖర్ కొట్టుకుపోయాడు. బుధవారం రాత్రి నుంచి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు జిల్లాలోని వాగులు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి.

# బక్రీద్‌లో ఎన్ని గోవులను రక్షించారు

**డిజిపికి ఎమ్మెల్యే రాజాసింగ్ లేఖ**

**హైదరాబాద్,జూన్ 26(జై భీమ్ న్యూస్):**

బక్రీద్ సందర్భంగా పోలీసులు ఎన్ని ఆవులను రక్షించారని డీజీపీకి బీజేపీ ఎమ్మెల్యే రాజా సింగ్ లేఖ రాశారు. అందులో కీలక అంశాలను ప్రస్తావించారు. జంతువుల రవాణా, వధకు ఎన్ని పశువైద్య ధృవీకరణ పత్రాలు జారీ చేశారు? రాష్ట్రవ్యాప్తంగా అక్రమ గోవధను ఆపడానికి ఎలాంటి దీర్ఘకాలిక చర్యలు అమలు చేయబడుతున్నాయి? అని అడిగారు. ‘పెద్ద ఎత్తున అక్రమ గోవధ అనేది శాంతిభద్రతల సమస్య మాత్రమే కాదు. ఇది మన సమాజం యొక్క సాంస్కృతిక, ఆధ్యాత్మిక నిర్మాణంపై ప్రత్యక్ష దాడి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనేక సందర్భాల్లో గోవులను రక్షించడానికి , గో రక్ష కమిటీలను స్థాపించడానికి తన నిబద్ధతను వ్యక్తం చేశారు. ఈ దార్శనికతను గౌరవించాలని, సంవత్సరంలో 365 రోజులు గో సంరక్షణ చట్టాలను అమలు చేయడానికి చురుకైన చర్యలు తీసుకోవాలని నేను మీ శాఖను కోరుతున్నాను.‘ అని డీజీపీకి రాసిన లేఖలో ఎమ్మెల్యే రాజాసింగ్ ప్రస్తావించారు. వివాదాస్పద వ్యాఖ్యలతో తరుచూ వార్తల్లో నిలిచే గోషా మహల్ బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిపై ఇటీవల ప్రశంసలు కురిపించిన విషయం తెలిసిందే. తెలంగాణలో కొత్త గోశాలల నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై హర్షం వ్యక్తం చేశారు. ఈ నిర్ణయం తీసుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఆయన ధన్యవాదాలు తెలిపారు. వేల సంఖ్యలో ఆవులు, దూడలు, ఎద్దులను కబేళాల్లో అక్రమంగా చంపుతున్నారని ఆరోపించిన రాజాసింగ్.. దీనిని నివారించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలన్నారు.

# బెదరింపు కాల్స్ నేపథ్యంలో ఎంపికి భద్రత పెంపు

**హైదరాబాద్,జూన్ 26(జై భీమ్ న్యూస్):**

ఇటీల బెదరింపు కాల్ రావడంతో మెదక్ భాజపా ఎంపీ రఘునందన్‌రావుకు భద్రత పెంచాలని పోలీసు శాఖ నిర్ణయించింది. ఇటీవలే రఘునందన్‌రావుకు మావోయిస్టుల నుంచి బెదిరింపు కాల్ వచ్చిన విషయం తెలిసిందే. దీనిపై విచారణ చేపట్టిన పోలీసు శాఖ మెదక్ ఎంపీకి భద్రత అవసరమని నిర్ధారణకు వచ్చింది. ఇకపై రఘునందన్‌రావు పర్యటనలో ఎస్కార్ట్ ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. ఈమేరకు మెదక్ పార్లమెంట్ నియోజకవర్గంలోని ముగ్గురు ఎస్పీలకు ఆదేశాలు జారీ అయ్యాయి. రఘునందన్‌రావుకు పీపుల్స్‌వార్ మావోయిస్టు పేరుతో బెదిరింపు కాల్ వచ్చింది. సోమవారం సాయంత్రంలోగా చంపుతామంటూ ఆగంతకుడు ఫోన్ చేశాడు. తాను మధ్యప్రదేశ్‌కు చెందిన మావోయిస్టునంటూ బెదిరించాడు. మేడ్చల్ జిల్లా దమ్మాయిగూడలో ఓ ప్రైవేటు పాఠశాల కార్యక్రమానికి ఎంపీ హాజరైన సమయంలో ఈ ఘటన జరిగింది. ఈ ఫోన్‌కాల్‌ను రఘునందన్ పీఏ లిఫ్ట్ చేశారు. బెదిరింపు కాల్‌పై డీజీపీ, మెదక్ జిల్లా ఎస్పీ, ఇతర ఉన్నతాధికారులకు రఘునందన్‌రావు ఫిర్యాదు చేశారు.

జై భీమ్
తెలుగు దినపత్రిక
POWER OF PEOPLE
Jai Bheem

# యువత మత్తుకు బానిసలుగా మరొద్దు

**వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్**

**హనుమకొండ, (జై భీమ్ న్యూస్)**

యువత మత్తు పదార్థాలకు బానిసలుగా మరొద్దని వరంగల్ పోలీస్ కమిషనర్ యువతకు పిలుపునిచ్చారు. అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగ వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని హనుమకొండ డివిజినల్ పోలీసుల ఆధ్వర్యంలో భీమారంలోని ఎస్. వీ. ఎస్ కళాశాలో ఏర్పాటు చేసిన కార్యక్రమనికి ముఖ్య అతిదులుగా హాజరైన వరంగల్ పోలీస్ కమిషనర్, వరంగల్ జిల్లా కలెక్టర్ డా. సత్య శారద, జిడబ్ల్యూఎంసి కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ ముందుగా కాలేజీ ఆవరణలో ముందుగా మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా మొక్కలను నాటారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశం పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ వరంగల్ పోలీస్ కమిషరేట్ మాదక ద్రవ్యాలను తరిమికొట్టాల్సిన భాధ్యత మనందరి పై వుందని. మత్తు పదార్థాలకు యువత దూరంగా వుండాలని, డ్రగ్స్ కారణంగా యువత భవిష్యత్తు అంధకారంగా మారుతుందని. యువత డ్రగ్స్ పై పోరాటం చేయాలని. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఎవరైనా మత్తు పదార్థాలు విక్రయించిన, వినియోగించిన పోలీసులకు సమాచారం అందించాలని పోలీస్ కమిషనర్ తెలిపారు. వరంగల్ కలెక్టర్ మాట్లాడుతూ మత్తు పదార్థాలను అరికట్టేందుకు ప్రజలు యువత విద్యార్థులు కలసికట్టుగా ముందడుగు వేసి వరంగల్ ను డ్రగ్స్ రహిత జిల్లాగా మారుద్దామని అన్నారు. సమాజంపై మాదకద్రవ్యాల వల్ల కలిగే దుష్పరిణామాలపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు.జిడబ్ల్యూఎంసి కమిషనర్ మత్తు పదార్థాల బారిన పడకుండా తల్లిదండ్రులు జాగ్రత్తపడాలన్నారు. యువత మత్తు పదార్థాల జోలికి వెళ్లొద్దన్నారు.అనంతరం మాదక ద్రవ్యాలకు వ్యతిరేకం సంఘటితం అవుతామని, సమాజం నుండి మాదక ద్రవ్యాలను తరిమి వేద్దామని విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో సెంట్రల్ జోన్ డీసీపీ షేక్ సలీమా, ఏసీపీలు నర్సింహా రావు, కాజీపేట్ ఏసీపీ ప్రశాంత్ రెడ్డి, ఇన్స్ స్పెక్టర్లు రవికుమార్, శివకుమార్, రంజిత్ కుమార్, కేంద్ర సాహిత్య అవార్డు అంపశయ్య నవీన్, ఆచార్య రవికుమార్, అనిత ఇతర పోలీస్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.




## మాదకద్రవ్యాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించిన నరసింహుల పేట ఎస్సై సురేష్



**నరసింహుల పేట, జై భీమ్ న్యూస్**

మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట మండలంలోని మోడల్ స్కూల్ లో గురువారం ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపీఎస్ అదేశాల మేరకు విద్యార్థులకు అంతర్జాతీయ మాదకద్రవ్యాల నిర్మూలన దినోత్సవ సందర్భంగా అవగాహన సదస్సు మరియు డ్రాయింగ్ కాంపిటీషన్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నరసింహులపేట ఎస్సై సురేష్ హాజరై విద్యార్థులకు మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలపై విద్యార్థులకు అవగాహన కలిగించారు. అంతేకాకుండా డ్రాయింగ్ కాంపిటీషన్లో విజయతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్సై సురేష్ మాట్లాడుతూ యువత మాదక దవ్యాలకు అలవాటు పడి ఆరోగ్యంతో పాటు జీవితాన్ని నాశనం చేసుకోవద్దన్నారు. డ్రగ్స్ కు అలవాటు పడినవారు విచక్షణ కోల్పోయి ఏం చేస్తున్నారో తెలియని పరిస్థితుల్లో అగైత్యాలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## యాంటీ డ్రగ్స్ వారోత్సవాలలో భాగంగా విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించిన పాలకుర్తి పోలీసులు



**పాలకుర్తి, జై భీమ్ న్యూస్**

పాలకుర్తి మండల కేంద్రంలోని లో యాంటీ డ్రగ్ వారోత్సవాలలో భాగంగా రాజీవ్ చౌరస్తాలో వరంగల్ సిపి సన్ ప్రీత్ సింగ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు, హై స్కూల్ విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించి విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించడం జరిగింది ఈ కార్యక్రమంలో పాలకుర్తి సీఐ జానకిరామ్ రెడ్డి,ఎస్సై దూలం పవన్ కుమార్ , లింగారెడ్డి విద్యార్థులకు యాంటీ డ్రగ్స్ వాడకం వల్ల కలిగే దుష్ప్రభావాల గురించి స్కూల్ విద్యార్థులకు అవగాహన కల్పించినారు. ఈ సందర్భంగా సిఐ జానకిరామ్ రెడ్డి మాట్లాడుతూ డ్రగ్స్ వాడటం వల్ల కలిగే అనర్థాలను వివరించడంతోపాటు పిల్లలందరినీ యాంట్రీ డ్రగ్ సోల్జర్ గా ఎన్రోల్ చేయించడం జరిగింది, ప్రతి ఒక్కరూ డ్రగ్స్ గురించి అవగాహన కలిగించుకోవడంతోపాటు ఇతరులు కూడా దానికి బానిస కాకుండా వారికి కూడా అవగాహన కలిగించాలని తెలిపినారు.ఇట్టి డ్రగ్స్ గురించి తెలిసిన,సరఫరా చేసిన, అమ్మినట్లు తెలిసిన సమాచారాన్ని వెంటనే 1908 నెంబర్ కు ఫోన్ చేసి తెలపాలని తమ యొక్క వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. పిల్లలందరితో యాంటీ డ్రగ్ సోల్జర్ గా ఎన్రోల్ కావడం కోసం క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి సోల్జర్ గా నమోదు చేపించుకున్నామని ఈ సందర్భంగా డ్రగ్స్ వాడము ఇతరులకు అవగాహన కల్పిస్తామని విద్యార్థులు ప్రతిజ్ఞ చేయడం జరిగింది.

## మత్తు పదార్థాలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించిన గూడూరు ఎక్సైజ్ పోలీసులు

**గూడూరు, జై భీమ్ న్యూస్**

అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా వరంగల్ ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ అంజన్ రావు ఆదేశాలు మేరకు అదేవిధంగా మహబూబాబాద్ డిపిఈఓ కిరణ్ ఆదేశాల మేరకు గూడూరు లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మరియు అరబిందో పాఠశాలలో మాదకద్రవ్యాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గూడూరు ఎక్సైజ్ సిఐ బిక్షపతి మాట్లాడుతూ విద్యార్థులకు మాదకద్రవ్యాలపై, వాటి వాడకం వల్ల జరిగే నష్టాలపై అలాగే జరిగే దుష్పరిణామాలపై అవగాహన కల్పించడం జరిగింది మరియు విద్యార్థులచే మాదకద్రవ్యాల నిరోధకంపై ప్రతిజ్ఞను చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గూడూరు ఎక్సైజ్ ఎస్సై రాజేశ్వరి, ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులు శ్రీధర్ సింగ్, ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు అలాగే అరబిందో పాఠశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




## కార్పొరేట్ ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఫీజుల నియంత్రణ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలి

**పి.డి.ఎస్.యు తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పొడపంగి నాగరాజు**




**హన్మకొండ జిల్లా, జై భీమ్ న్యూస్**

రాష్ట్రంలో ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఫీజులో నియంత్రణ లేకపోవడంతో విచ్చలవిడిగా ఫీజులు దోపిడీకి పాల్పడుతూ తల్లిదండ్రులను మోసం చేస్తున్నారు నరని మోసం చేస్తున్నారని తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం ఫీజుల నియంత్రణ చట్టాన్ని తీసుకొచ్చి పకడ్బందీగా అమలు చేయాలని పి.డి.ఎస్. యు తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పొడపంగి నాగరాజు అన్నారు ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పి.డి.ఎస్.యు వరంగల్ జిల్లా కార్యవర్గ సమావేశం జిల్లా అధ్యక్షుడు గుర్రం అజయ్ అధ్యక్షతన యూనివర్సిటీ ఆఫ్ ఆర్ట్స్ అండ్ సైన్స్ లో కాలేజ్ జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పొడపంగి నాగరాజు మాట్లాడుతూ చాలా సంవత్సరాలు గడుస్తున్నా ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఈ చట్టాన్ని అమలు చేయడంలో వైఫల్యం చెందారని దీనితో పేద దళిత బడుగు బలహీన వర్గాల విద్యార్థులు చదువుకు దూరం అవుతున్నారని అన్నారు ఎలాంటి అనుమతులు లేకుండా కార్పొరేట్ ప్రైవేట్ విద్యాసంస్థలు విచ్చలవిడిగా పుట్టుకొచ్చాయి వీటిపైన విద్యాధికారుల నిర్లక్ష్యం వహించడం వలన కార్పొరేట్ ప్రైవేట్ పాఠశాలల్లో పాఠ్యపుస్తకాలు, టై,బెల్ట్,షూస్ వివిధ రకాల పేర్లతో తల్లిదండ్రుల నుండి అధిక మొత్తంలో ఫీజులను వసూలు చేస్తున్నారు తక్షణమే వీటి పైన విద్యా అధికారులు చర్యలు తీసుకోవాలని, నిబంధనలకు విరుద్ధంగా అనుమతులు లేని పాఠశాలను రద్దు చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు లేని పక్షాన ఉద్యమ ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి మర్రి మహేష్, కోశాధికారి సామాజి పవన్, సభ్యులు ప్రకాష్, రాజేష్, అనిల్,రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ అకాడమీలో ఘనంగా నిర్వహించిన అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం

**హన్మకొండ జిల్లా, జై భీమ్ న్యూస్**



ఈనెల 26న అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవాన్ని తెలంగాణ పోలీస్ అకాడమీలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజా బహద్దూర్ వెంకట్రామిరెడ్డి తెలంగాణ పోలీస్ అకాడమీ డైరెక్టర్ అభిలాష బిస్త్ ఐపిఎస్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మత్తు పదార్థాల వినియోగాన్ని నివారించి డ్రగ్ ఫ్రీ స్టేట్ గా చేసేందుకు పోలీస్ మరియు ఎక్సైజ్ అధికారులకు ఎన్.డి.పి.ఎస్ కోర్సులు నిర్వహిస్తున్నామన్నారు. ఇప్పటివరకు 22 దఫాలు గా 2551 మంది అధికారులకు ఎన్.డి.పి.ఎస్ కేసుల దర్యాప్తు పై అకాడమీలో శిక్షణ ఇచ్చామని తెలిపారు. యువత మత్తు పదార్థాల వినియోగాన్ని మానుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అకాడమి డైరెక్టర్ తో పాటు జాయింట్ డైరెక్టర్ మురళీధర్ ఐపిఎస్, కోర్సు డైరెక్టర్ డాక్టర్ ధనజ ఎ డి, కోర్సు కోఆర్డినేటర్లు భాస్కర్, రఘునందన్, అమృతా రెడ్డి డిఎస్పిలు, కోర్సు ట్రైనీలు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.






## కేయూ మహిళా ఇంజనీరింగ్ విద్యార్థినులకు అంతర్జాతీయ యోగ డే సందర్భంగా సర్టిఫికెట్లు ప్రధానం



**హన్మకొండ జిల్లా, జై భీమ్ న్యూస్**

ఈనెల 21న కాకతీయ యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ ప్రొఫెసర్ ఈసం నారాయణ ఆధ్వర్యంలో యూనివర్సిటీ స్పోర్ట్స్ గ్రౌండ్ లో నిర్వహించిన యోగ డే కార్యక్రమంలో మహిళా ఇంజనీరింగ్ కాలేజ్ కాకతీయ యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ వాలంటరీస్ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ తూర్పాటి వెంకటేష్ ఆధ్వర్యంలో పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ వాలంటరీ యోగ డే లో పాల్గొన్న విద్యార్థినిలకు కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కే బిక్షాలు సర్టిఫికెట్ లను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల అకాడమీ కోఆర్డినేటర్ వేణుగోపాల్ రెడ్డి, కళాశాల సూపరిండెంట్ వీరు నాయక్ పాల్గొని విద్యార్థినులను అభినందించారు.

## మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం



**వరంగల్, జై భీమ్ న్యూస్**

వరంగల్ లాల్ బహదూర్ కళాశాలలో డ్రగ్స్ నివారణ వ్యతిరేక దినోత్సవం అవగాహన కార్యక్రమం ఇంటర్ ఎన్సిసి పదవ తెలంగాణ బెటాలియన్ సంయుక్తంగా నిర్వహించినట్లు ఈ కార్యక్రమానికి వరంగల్ అసిస్టెంట్ సిటీ పోలీస్ కమిషనర్ బి నందిరం నాయక్ ముఖ్యఅతిథిగా హాజరైనట్లు ప్రిన్సిపల్ డాక్టర్ అరుణ తెలిపారు కళాశాల నుండి ములుగు రోడ్ జంక్షన్ వరకు మరియు కేఎంసి క్రాస్ రోడ్ నుంచి కళాశాల వరకు భారీ ర్యాలీ ఏసిపి ఆధ్వర్యంలో నిర్వహించినట్లు ప్రిన్సిపల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ గోపి సబ్ ఇన్స్పెక్టర్ శివ కృష్ణ మధుకర్ రావు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# బాధ్యతతో ఉన్నప్పుడే మాదకద్రవ్యాల భారి నుంచి రక్షించబడుతాం

**కేయూ వైస్ ఛాన్సలర్ ఆచార్య కే. ప్రతాప్ రెడ్డి**

**హన్మకొండ జిల్లా, జై భీమ్ న్యూస్**




బాధ్యతతో ఉన్నప్పుడే మాదకద్రవ్యాల భారి నుంచి రక్షించబడుతం అని కాకతీయ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య కే. ప్రతాప్ రెడ్డి అన్నారు, విశ్వవిద్యాలయ జాతీయ సేవా పథకం, హన్మకొండ జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ సంయక్త నిర్వహణ లో, జూన్ 26 అంతర్జాతీయ డ్రగ్ దుర్వినియోగ వ్యతిరేక దినోత్సవం సందర్భంగా విశ్వవిద్యాలయ సెనెట్ హాల్ లో జాతీయ సేవ పథకం ప్రోగ్రాం కో ఆర్డినేటర్ ఆచార్య ఈసం నారాయణ అద్యక్షతన నిర్వహించిన సమావేశంలో ముఖ్య అతిదిగా పాల్గొని విద్యార్థులు, పరిశోధకులు, బోధనేతర, బోధనా ఉద్యోగులను ఉద్దేశించి ప్రసంగించారు, కాకతీయ యూనివర్సిటీ డ్రగ్ ఫ్రీ యూనివర్సిటీ అని, క్షణిక ఆనందం కోసం తప్పటిఅడుగు వేయవద్దు అన్నారు. వ్యక్తిగతం గానే కాకుండా కుటుంబ, సమాజం, దేశం పై ప్రభావం ఉంటుంది అన్నారు, దీనికి బాధ్యత మనమే తీసుకోవాలి అన్నారు, మన మెదడులో వస్తున్న మార్పులు గమనిస్తూ, తద్వారా మనలో వస్తున్న దోరణిలను గమనించాలి, మాదకద్రవ్యాల వినియోగంలో చాలా అప్రమత్తంగా ఉండాలి అన్నారు, విశిష్ట అతిదిగా విచేసిన హన్మకొండ జిల్లా ప్రిన్సిపాల్ డిస్ట్రిక్ట్ జడ్జి, జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ చైర్మన్ డాక్టర్ కే.పట్టాభి రామారావు మాట్లాడుతూ బావిభారత యవత మత్తు పదార్థాల పై యుద్ధం చేయాలి అన్నారు. కాకతీయ యూనివర్సిటీని డ్రగ్ రహిత యూనివర్సిటీ అన్నారు, అవగాహనతో శారిరిక, మానసిక ఆరోగ్యం తద్వారా ఏదైనా సాదించవచ్చు అన్నారు, డ్రగ్స్ దుష్పరుణామలతో జీవితం నాశనం చేసుకోకుండా, మంచి భవిష్యత్ నిర్మించుకోవాలి అన్నారు, డ్రగ్స్ కు దూరంగా ఉండాలి, డ్రగ్స్ పై సమాచారం ఇవ్వాలి అన్నారు, రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం మాట్లాడుతూ డ్రగ్స్ కు జీవితాన్ని బానిస చేసుకోవద్దు అని, తల్లి తండ్రులు పిల్లలను కనిపెడుతూ ఉండాలి అని, ఈ సందర్భంగా వేసిన షార్ట్ ఫిల్మ్ చూసి తాను భావోద్వేగానికి గురి అయినట్టు, విద్యార్థులు తల్లితండ్రుల ఆశలు, ఆశయాలు నెరవేర్చాలి అన్నారు, పాలకమండలి సభ్యురాలు, కే. అనితా రెడ్డి మాట్లాడుతూ యువత టార్గెట్ గా ఉంది అన్నారు, డ్రగ్ బారినపడిన యువత డీఅడిక్షన్ సెంటర్ లను వాడుకోవాలి అని, వరంగల్ లో కూడా పూర్తిస్థాయి డ్రగ్ డీఅడిక్షన్ సెంటర్ లు ఉన్నాయి అని అన్నారు, వరంగల్ నార్కోటిక్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ శ్రీకాంత్ కే. మాట్లాడుతూ దేశ అబివృద్ధికి గొడ్డలిపెట్టు మాదక ద్రవ్యాల వాడకం అన్నారు, మాదకద్రవ్యాల వాడిన, అమ్మిన, ఉత్పత్తి చేసిన నేరంగా పరిగణిస్తం అన్నారు, ఈ కార్యక్రమం లో హన్మకొండ జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ క్షమా దేశపాండే మాట్లాడుతూ మాదకద్రవ్యాల బారిన పడవద్దు అన్నారు, ఈ కార్యక్రమంలో విద్యార్థులకు నిర్వహించిన పోటిల విజేతలకు సర్టిఫికేట్ ప్రధానం చేసారు, ఈ సందర్భంగా ఆంటీ డ్రగ్, సే నో టూ డ్రగ్స్ పోస్టర్ లను విడుదల చేసారు. ఈ విషయం లో విద్యార్థులు, ఇతరాలు 1908 కు ఫోన్ చేయవచ్చు అని తెలియచేసే సమాచారం ను అందించారు. ఈ సందర్భంగా కాంపస్ లో జాతీయ సేవ పథకం వాలంటీర్ లు, విద్యార్థులు ర్యాలి నిర్వహించారు, విద్యార్థులు, ఉద్యోగులచే ప్రతిజ్ఞ చేపించారు. జాతీయ సేవా పథకం ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ టి.రాధిక స్వాగతం పలుకగా, డాక్టర్ సుజాత వందనసమర్పణ గావించారు. పలువురు ప్రోగ్రాం ఆఫీసర్ లతో పాటు వాలంటీర్ లు, బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు. అదే విధంగా విశ్వవిద్యాలయ కేంద్ర గ్రంధాలయం లో మెంబెర్ ఇంచార్జ్ డాక్టర్ బి. రాధికా రాణి విద్యార్థులు తో ప్రతిజ్ఞ చేపించారు, జగురుకతతో మెలగాలి అని కోరారు, ఎటువంటి అనుమానం వచ్చిన 1908 కు ఫోన్ చేయవచ్చు అని అన్నారు.

# కాకతీయ యూనివర్సిటీ హాస్టల్ డైరెక్టర్ వెంటనే రాజీనామా చేయాలి

**కేయూ హాస్టల్లో ఎలుకలు కరుస్తున్నాయని విద్యార్థులు కంప్లైంట్ చేసిన పట్టించుకోని హాస్టల్ డైరెక్టర్**
**స్వేరో స్టూడెంట్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు, కేయూ ఇన్చార్జ్ ఎల్తూరి సాయికుమార్**

**హన్మకొండ జిల్లా, జై భీమ్ న్యూస్**




స్వేరో స్టూడెంట్స్ యూనియన్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు కాకతీయ యూనివర్సిటీ ఇంచార్జ్ ఎల్తూరి సాయికుమార్ మాట్లాడుతూ కాకతీయ యూనివర్సిటీలో విద్యార్థుల సమస్యలు పట్టించుకోని హాస్టల్ డైరెక్టర్ వెంటనే రాజీనామా చేయాలనీ డిమాండ్. గత సంవత్సరం పాటు విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని పలుమార్లు చెప్పిన పట్టించుకోకుండా ఒంటెద్దు పోకడ పోతున్నా హాస్టల్ డైరెక్టర్ గారు వర్షాకాలం సందర్భంగా విద్యార్థుల హాస్టల్ పరిసరాల్లో చెట్లు ఉండడంతో ,దోమలు ,ఈగలు ఆలుతున్న పట్టించుకోని హాస్టల్ డైరెక్టర్ అదేవిధంగా నిన్న గాక మొన్న పోతన హాస్టల్లో మహిళ విద్యార్థులకు ఎలు కలు కరిసిన వైనాన్ని కూడా ఇంతవరకు బయటికి తీయక పోవడానికి ప్రధాన కారణం హస్టల్ డైరెక్టర్ అని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాం. హాస్టల్ డైరెక్టర్ పదవి బాధ్యతలు స్వీకరించిన అప్పటినుండి ఇప్పటివరకు ఏ ఒక్క హాస్టల్ కూడా తనిఖీ చేయకుండా విద్యార్థులతో ముఖాముఖి కాకుండా తను ఒంటెద్దు పోకడను ఒక విద్యార్థిగా ఒక విద్యార్థి సంఘా నాయకునిగా నేను ప్రశ్నిస్తా ఉన్న ఈ కాకతీయ యూనివర్సిటీలో ఎస్సీ ఎస్టీ బీసీ మరియు మైనారిటీ విద్యార్థులే చదువుకుంటారు మరి చదువుకోవడానికి వస్తే ఈ ఎలుకలు ,ఈ దోమలు ,ఈగలు, భోజనం సరిగా ఉండకపోవడం మరియు అదే విధంగా విద్యార్థులకు పడుకోనికి సరైన సౌకర్యం లేకపో వడానికి తీవ్రంగా ఖండిస్తున్నాం. కొంతమంది వర్కర్లే హాస్టల్ డైరెక్టర్ గా వ్యవహరిస్తున్న వైనాన్ని కాకతీయ యూనివర్సిటీ వైస్ ఛాన్సర్ ప్రతాప్ రెడ్డికి చెప్పిన ఇంతవరకు వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోకపో వడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. హాస్టల్ డైరెక్టర్ మీద విచారణ కమిటీ వేసి తక్షణమే పదవి నుంచి తొలగిం చాలని స్వేరో స్టూడెంట్స్ యూనియన్ కమిటీ ఆధ్వర్యంలో హాస్టల్ ఆఫీస్ వద్ద ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్వేరో స్టూడెంట్స్ యూనియన్ కాకతీయ యూనివర్సిటీ నాయకులు ప్రణయ్, రవి,తేజ, పవన్, రాహుల్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు పెరగాలి

**జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**
**అంగన్వాడి కేంద్రాలు, ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు, గురుకులాల్లో విద్యార్థుల నమోదు పై సమీక్షా సమావేశం**

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు పెరగాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. గురువారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లాలో అంగన్వాడీ కేంద్రాలు, ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు, గురుకులాల్లో విద్యార్థుల నమోదు పై పాఠశాల విద్య, ఇంటర్మీడియట్, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంక్షేమ గురుకులాల అధికారులు, ఎంఈవోలతో సమీక్షా సమావేశాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రాల్లో గత, ప్రస్తుత విద్యా సంవత్సరంలో ఎంతమంది విద్యార్థుల నమోదు జరిగిందనే వివరాలను జిల్లా సంక్షేమ అధికారి జయంతి, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు గురించిన సమాచారాన్ని జిల్లా విద్యా శాఖాధికారి వాసంతి, ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో విద్యార్థుల చేరికల గురించి ఇంటర్మీడియట్ విద్యా శాఖ సూపరిఎంటెండెంట్ చంద్రమౌళి జిల్లా కలెక్టర్ కు వివరించారు. అంగన్వాడి కేంద్రాలలో పూర్వ ప్రాథమిక విద్యను పూర్తి చేసుకున్న విద్యార్థులు ఎంత శాతం ప్రభుత్వ పాఠశాలల్లో మొదటి తరగతిలో చేరారు, ప్రభుత్వ పాఠశాలల్లో పదోతరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులు ఎంతమంది ప్రభుత్వ జూనియర్ కళాశాలలు, గురుకులాలకు వెళ్లారనే వివరాలను జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.




అనంతరం జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థుల నమోదు ఇంకా పెరగాలన్నారు. మూడేళ్లు దాటిన చిన్నారులను అంగన్వాడీ కేంద్రాలలో చేరే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. పాఠశాలల్లో విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించాలన్నారు. విద్యార్థులందరికీ యూనిఫామ్స్ అందాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఎన్రోల్మెంట్ ను మూడు వేలు పెంచాలన్నారు. తక్కువ ఎన్ రోల్మెంట్ ఉన్న మండలాల్లో విద్యార్థులు ఎక్కువ నమోదు అయ్యేవిధంగా చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ ప్లానింగ్ కోఆర్డినేటర్ మహేష్, సీఎంఓ సుదర్శన్ రెడ్డి,ఏఎస్పీ రఘు చంద్ర రావు, వివిధ మండలాల ఎంఈఓలు, సంక్షేమ అధికారులు, సిడిపిఓలు పాల్గొన్నారు.

# గ్రామాభివృద్ధికి మార్గం యువ నాయకత్వం ద్వారానే సాధ్యం

**ఈసారి ప్రతి గ్రామానికి యువతే సర్పంచ్ కావాలి**
**గ్రామాల్లో యువత స్థానిక ఎన్నికల బరిలోకి రావడానికి సిద్ధంగా ఉండాలి**
**వరిపల్లి అనిల్ కుమార్ పిలుపు**

**మహబూబాబాద్ జిల్లా(నెల్లికుదురు) జై భీమ్ న్యూస్**



త్వరలో జరగనున్న తెలంగాణ స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో, గ్రామ అభివృద్ధికి యువత నాయకత్వం అత్యంత అవసరమని సోషల్ జస్టిస్ పార్టీ స్టేట్ యూత్ ప్రెసిడెంట్ వరిపల్లి అనిల్ కుమార్ వెల్లడించారు. దశాబ్దాలుగా కొంతమంది గ్రామ రాజకీయాల్లో అధికారాన్ని తుపాకీలా ఉపయోగిస్తు యువతను తక్కువగా చూసి, నియంత్రించే ప్రయత్నాలు చేశారు. కానీ ఇప్పుడు పరిస్థితులు మారాయి. యువతే మార్పు తేవగల శక్తి అని, ప్రజల సమస్యలపై అవగాహన ఉన్న యువత రాజకీయాల్లోకి రావాలని, ముఖ్యంగా సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీ,వార్డు మెంబర్ లాంటి స్థానాలకు పోటీ చేయడానికి సిద్ధంగా ఉండాలి అని ఆయన పిలుపునిచ్చారు. ఓ యువత! ఇంకెన్నాళ్లు వాళ్ళకి వీళ్ళకు జై కొట్టుకుంటూ బానిసగా పని చేస్తావు? ఈసారి నువ్వే కదన రంగానికి దిగి, నువ్వే గ్రామానికి నాయకుడవు కావాలి, అని ఆవేదనతో వ్యక్తం చేశారు.అభివృద్ధి, పారదర్శక పాలన, సమానతకు నాంది పలకాలంటే, యువత రాజకీయాల్లోకి రావడమే మార్గమని, గ్రామాల్లోని ప్రజలు కూడా మార్పు కోసం ఆశతో ఎదురు చూస్తున్నారని అనిల్ కుమార్ గురువారం ఒక ప్రకటనలో వెల్లడించారు.

# మెరుగైన వైద్య సేవలను అందించాలి

**జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**
**హనుమకొండ పోచమ్మ కుంటలోని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**





**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. గురువారం హనుమకొండ పోచమ్మ కుంటలోని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆరోగ్య కేంద్రంలోని ఓపి విభాగం, వ్యాక్సిన్ రూమ్, ఆపరేషన్ థియేటర్, ఫార్మసీ, ల్యాబ్ ని కలెక్టర్ పరిశీలించి వైద్యులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్య కేంద్రానికి సంబంధించిన పలు రికార్డులను తనిఖీ చేశారు. ప్రతిరోజు ఎంతమంది ఓపి సేవలకు వస్తుంటారని వైద్యాధికారిని అడిగి తెలుసుకున్నారు. ల్యాబ్ లో పరీక్షలు నిర్వహిస్తున్న తీరును కలెక్టర్ పరిశీలించారు. ఫార్మసీలో ఉన్న మందులను పరిశీలించి, ఇండెంట్ నమోదును ఏ విధంగా చేస్తున్నారని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. పట్టణ ఆరోగ్య కేంద్రానికి వైద్య సేవల నిమిత్తం వచ్చిన పేషంట్స్ తో కలెక్టర్ మాట్లాడారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ ఆరోగ్య కేంద్రానికి వచ్చే పేషెంట్స్ కు మెరుగైన వైద్య సేవలను అందించాలని, వారు చెప్పే ఆరోగ్య సమస్యలను ఓపిగ్గా విని అందుకు తగిన విధంగా వైద్య సేవలను అందించాలన్నారు. ఆరోగ్య సమస్యలు ఉన్నట్లయితే సమీపంలోని ప్రభుత్వ ఆసుపత్రులలో అందించే వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆరోగ్య కేంద్రానికి వచ్చిన పేషెంట్లకు సూచించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య, పట్టణ ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ దీప్తి, డెమో అధికారి అశోక్ రెడ్డి, వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

# పోలీస్ కస్టడీ ముగియడంతో జైలుకు కాకాణి తరలింపు

**నెల్లూరు,జూన్ 26(జై భీమ్ న్యూస్) :**

వైకాపా నేత కాకాణి గోవర్ధన్‌రెడ్డి రెండు రోజుల కస్టడీ ముగిసింది. సర్వేపల్లి రిజర్వాయర్‌లో గ్రావెల్ అక్రమ తవ్వకాల కేసులో వైకాపా నేత కాకాణి గోవర్ధన్‌రెడ్డి పోలీస్ కస్టడీ ముగిసింది. కృష్ణపట్నం పోలీస్‌స్టేషన్‌లో సిట్ డీఎస్పీ రామాంజనేయులు బృందం ఆయన్ను ప్రశ్నించింది. రెండో రోజు కూడా ఒక్క ప్రశ్నకూ జవాబివ్వనట్లు సమాచారం. సిట్ విచారణ ముగియడంతో నెల్లూరు జిల్లా రెండో అదనపు కోర్టులో ఆయన్ని సిట్ అధికారులు ప్రవేశపెట్టారు. అనంతరం నెల్లూరు కారాగారానికి తరలించారు. మొదటి రోజు విచారణలో 30 ప్రశ్నల్లో ఒక్కదానికీ ఆయన సమాధానమివ్వలేదు.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE Jai Bheem

# వైభవంగా ప్రారంభమైన భద్రకాళి శాకంభరీ నవరాత్ర మహోత్సవములు





**వరంగల్, జై భీమ్ న్యూస్**

చరిత్ర ప్రసిద్ధిగాంచిన వరంగల్ మహానగరంలో పరమపావనమైన పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతున్న శ్రీ భద్రకాళీ దేవస్థానంలో శాకంభరీ నవరాత్ర మహోత్సవములు గురువారం రోజున అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి, ఉదయం గం. 04-30లకు నిత్యాహ్నికం పూర్తయిన పిమ్మట అమ్మవారికి ఉత్సవానుజ్ఞ ప్రార్ధన జరిపి అమ్మవారి నుండి అనుమతి వచ్చిన మేరకు ఉత్సవ కార్యక్రమాలను ప్రారంభించారు. గణపతి పూజ, పుణ్యాహవాచనం, ఉత్సవ పూర్వాంగవిధి అర్చకులు నిర్వహించారు. ఉదయం గం. 11-00లకు కుడా చైర్మన్ ఇనుగాల వెంకట్రామిరెడ్డి, ధర్మకర్తల మండలి చైర్మన్ డా. శివసుబ్రహ్మణ్యం, ధర్మకర్తలు జ్యోతి ప్రజ్వలన చేసి ఉత్సవాలను ఎంతో వైభవంగా ప్రారంభించారు. ఆలయానికి విచ్చేసిన కుడా చైర్మన్ ఇనుగాల వెంకట్రామిరెడ్డికి ఆలయ ఈఓ శేషభారతి, ప్రధానార్చకులు శ్రీభద్రకాళి శేషులు, ధర్మకర్తల మండలి చైర్మన్ డా? శివసుబ్రహ్మణ్యం, ధర్మకర్తలు తొనుపునూరి వీరన్న, గాదె శ్రవణ కుమార్ రెడ్డి, ఓరుగంటి పూర్ణచందర్, తొగరు క్రాంతి, బింగి సతీష్, మోతుకూరి మయూరి రామేశ్వర్రావు, గాండ్ల స్రవంతి, నార్ల సుగుణ, పాలడుగు ఆంజనేయులు, జారతి వెంకటేశ్వర్లు, అనంతుల శ్రీనివాస్ రావు పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికారు. ముందుగా వల్లభ గణపతిని దర్శించిన అనంతరం ఆలయంలోకి ప్రవేశించి జ్యోతి ప్రజ్వలన చేసి ఉత్సవాలను ప్రారంభించారు. అనంతరం అర్చకులు సహస్ర కలశాభిషేక ఏర్పాట్లు పూర్తిచేశారు. ఈ సందర్భంగా గ్రహమఖం మూలమంత్ర హెూమం, శాంతి హెూమం నిర్వహించిన తదుపరి అమ్మవారికి దాదాపు 2 గంటల సేపు 1008 కలశాలతో అభిషేకం నిర్వహించారు. అభిషేకం జరుగుతున్నంత సేపు భక్తులు తన్మయత్వంతో ఒక దివ్యానుభూతిని పొందారు. భక్తులంతా సహస్ర కలశాభిషేక అనుభూతిని ఒకరితో మరియొకరు పంచుకున్నారు. అనంతరం అమ్మవారి షడ్బేరాలలో అమ్మవారి ఎదురుగా ఉన్న బేరాన్ని (మూర్తి) కాళీ మాతగా, మహామండపంలోని బేరాన్ని కామేశ్వరీమాతగా అలంకరించి పూజారాధనలు జరిపారు. రాత్రి గం.08-30ని.లకు నీరాజన మంత్ర పుష్పములు, తీర్థప్రసాద వితరణతో గురువారం రోజు కార్యక్రమాలు పూర్తయ్యాయి. ఈ రోజు సహస్ర కలశాభిషేకానికి బాసాని విశ్వప్రకాశ్-శోభ దంపతులు, డా. సాయివిక్షిత్ డా. నిహంతి, కావ్యత్, కంచనకుంట్ల సాంబశివరెడ్డి - వినోద దంపతులు, కంచనకుంట్ల శ్రీధర్రెడ్డి- కీర్తి దంపతులు దాతలుగా వ్యవహరించారు. అట్లాగే శాకంభరీ నవరాత్ర తిథిమండల దేవతాయాగ దాతలు కాకిరాల నరసింహారావు-ఇందిర దంపతులు, డా. సంతోష్ శ్రీకాంత్ డా. రిదిమ దంపతులు, కౌటిల్య, డా. పోతాని రాజేశ్వరప్రసాద్-డా. లలితా దేవి దంపతులు. అంతేగాక అనేకమంది వ్యాపార ప్రముఖులు మరియు వివిధ రంగాల ప్రముఖులు, భక్తులు ఈ కార్యక్రమంలో వందలాదిగా పాల్గొన్నారు. గురువారం అమ్మవారిని దర్శించుకున్న ప్రముఖులలో కమర్షియల్ టాక్స్ డైరెక్టర్ హరిత అమ్మవారిని దర్శించుకున్నారు.

## సిమెంటు రోడ్డు నిర్మాణ పనుల్లో నాణ్యత పాటించాలి

**కార్పొరేటర్ శాంతి సాయిజన్**

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**



25 లక్షల రూపాయల వ్యయంతో ఇందిరానగర్ లోని మసీదు వీధి మరియు చర్చి వీధిలలో కొత్తగా నిర్మిస్తున్న సిమెంటు రోడ్డు నిర్మాణ పనులను కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ ఈరోజు పర్యవేక్షించడం జరిగింది. చాలా కాలం వేచి ఉన్న తర్వాత ఈ రెండు వీధుల్లో భూగర్భ డ్రైనేజీ పనులు పూర్తి చేసి రోడ్లు కూడా వేయిస్తున్నందుకు స్థానిక బస్తీ వాసులు కార్పొరేటర్కు కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఇందిరానగర్ లోని అన్ని వీధులు దాదాపుగా భూగర్భ డ్రైనేజీ పనులు పూర్తిచేసి సిమెంట్ రోడ్లు కూడా వేయించడం జరిగిందని తెలియజేశారు. ఇంద్రానగర్ మొదటి లెఫ్ట్ వీధి అలాగే ఇందిరానగర్ స్టార్టింగ్ లో పాడైన రోడ్డు స్థానంలో కూడా కొత్త సిమెంటు రోడ్లు తొందర్లోనే వేయిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు సాయిజెన్ శేకర్ విఠల్ యాదవ్ కట్ట బుచ్చన్న గౌడ్ చంద్రశేఖర్ గ్యాస్ బై ఆమీర్ జాకీర్ జానీ అహ్మద్ మరియు వర్క్ ఇన్స్పెక్టర్ విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టు కుటుంబానికి అండగా బిఆర్ఎస్ పార్టీ నాయకుడు సాయిజెన్ శేఖర్



**హైద్రాబాద్ జై భీమ్ న్యూస్**

ఇటీవల గుండెపోటుతో మృతి చెందిన ప్రజా దర్బార్ పత్రిక ఉప్పల్ సీనియర్ విలేకరి మాదిరాజు సురేష్ కుటుంబానికి నాచారం డివిజన్ కు చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకుడు సాయిజెన్ శేఖర్ ఆర్థిక సాయం అందజేశారు. గురువారం సాయిజెన్ శేఖర్ ఉప్పల్ కళ్యాణపురిలోని దివంగత సురేష్ నివాసానికి వెళ్లి ఆయన సతీమణికి 20 వేల రూపాయల నగదును అందజేశారు. ఇటీవల ఉప్పల్లో జరిగిన సురేష్ సంతాప సభలో ఇచ్చిన హామీ మేరకు సాయి జెన్ శేఖర్ ఈ ఆర్థిక సహాయాన్ని అందజేశారు. కార్యక్రమంలో టి యు డబ్ల్యు జె మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డి. వెంకటరామిరెడ్డి స్థానిక విలేకరులు కిషోర్ నరోత్తం రెడ్డి శివాజీ పాల్గొన్నారు.

## జిహెచ్ఎంసి సర్కిల్ -18 ఏసిపి పై యుద్ధానికి సిద్ధమంటున్న టిజెఎస్ఎస్


**టౌన్ ప్లానింగ్ ఏసీపీల అవినీతిపై కమిషనర్ స్పందించాలి**

**జిహెచ్ఎంసిలో విజిలెన్స్ అవినీతి అక్రమాలను పట్టించుకోదా..**

**టౌన్ ప్లానింగ్ ఏసిపి, సెక్షన్ ఆఫీసర్, చైన్ మెన్ ల అవినీతి ఆస్తులు కోట్లలోనే**

**హైద్రాబాద్, జై భీమ్ న్యూస్**

గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ సర్కిల్ 18 ఏసిపి పై తెలంగాణ జర్నలిస్టు సంక్షేమ సంఘం నాయకులు లిఖితపూర్వక ఫిర్యాదులతో జిహెచ్ఎంసిలో అలజడి మొదలైంది. ఏసిపి ఇంజా శ్రీనివాస్ చేసే అవినీతి అక్రమాలు పై పూర్తిస్థాయిలో ఏసీబీ, విజిలెన్స్ విచారణ జరపాలంటూ లిఖిత పూర్వకంగా ఫిర్యాదుల వెలువ. నిజాయితీగా వార్తలు రాసే మీడియా ప్రతినిధులను బెదిరింపులకు గురి చేస్తున్న అసిస్టెంట్ సిటీ ప్లానర్ నింజా శ్రీనివాస్ ఇప్పటికైనా తన బుద్ధి మార్చుకొని పత్రికా విలేకరులపై ఎదురుదాడి చేసే దానికంటే అక్రమ నిర్మాణాలను నేలమట్టం చేసే విధంగా తన తీరు మార్చుకుంటే బాగుంటుంది. జీతం తీసుకుంటుంది జిహెచ్ఎంసి నుండి పనిచేస్తుంది అక్రమ నిర్మాణదారుల కోసం సొమ్మొకడిది సోకొకడిది అన్నట్టు వ్యవహరిస్తున్న సర్కిల్ 18 ఏసిపి పై మరిన్ని ఫిర్యాదులకు సిద్ధమైన తెలంగాణ జర్నలిస్టు సంక్షేమ సంఘం టౌన్ ప్లానింగ్ అంటేనే నగరవాసుల్లో ఒక గుబులు ఉంది. అందులో మరి సర్కిల్ 18 జూబ్లీహిల్స్ అంటే అమ్మో అమ్మమ్మో అని అరిచే విధంగా తయారైంది. జిహెచ్ఎంసిలోని టౌన్ ప్లానింగ్ విభాగము నందు విచ్చలవిడిగా అవినీతి జరుగుతున్న ఉన్నతాధికారులు ఎందుకు చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారు.? అంతుచిక్కని ప్రశ్నగా మారింది. వాట్సాప్ గ్రూపులో ఇంజ శ్రీనివాస్ చేసిన పసలేని ఆరోపణలను ఎదిరిస్తూ జిహెచ్ఎంసిలోని ఉన్నతాధికారులందరినీ టీజేఎస్ఎస్ ఏసీపి పై ఫిర్యాదుల వెళ్ళువా మొదలెట్టింది. ఉన్నతాధికారులందరూ ఇప్పటికైనా త్వరితగతిన స్పందించి సర్కిల్ 18 ఏసిపి జిహెచ్ఎంసి రూల్ బుక్ ప్రకారం వ్యవహరించే విధంగా శాఖా పరమైన చర్యలు తీసుకుంటారని జర్నలిస్టు సంఘాలు తమ ఆవేదనను వ్యక్తపరుస్తున్నారు. అదేవిధంగా ఇంజ శ్రీనివాస్ అవినీతి అక్రమాలపై ఏసీబీ విచారణ చేయించాలని జిహెచ్ఎంసి కమిషనర్ ఏసీబీ డీజీకి లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేయాలని ఈ సందర్భంగా టీజేఎస్ఎస్ సభ్యులు డిమాండ్ చేశారు.



## జెండాలు వేరైనా ఎజెండా ఒక్కటే

**పాఠశాల ఆవరణలో పాఠ్యపుస్తకాలు విక్రయిస్తే సహించేది లేదు**

**ఫీజు నియంత్రణ చట్టాన్ని పటిష్టంగా అమలు పరచాలి**

**పాఠశాలలో పుస్తకాలు అమ్మితే భౌతిక దాడులకీ దిగుతం**

**ప్రైవేట్ పాఠశాలలకు కొమ్ముకాస్తున్న విద్యా శాఖ అధికారులు**



**కరీంనగర్ జిల్లా (హుజురాబాద్) జై భీమ్ న్యూస్**

హుజురాబాద్ పట్టణ కేంద్రంలో విద్యార్థి యువజన సంఘాల రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థి యువజన సంఘాల నాయకులు మాట్లాడుతూ విద్యను వ్యాపారం చేస్తూ పాఠశాలల ఆవరణలో అధిక ధరలకు పాఠ్య పుస్తకాలు విక్రయిస్తున్నారని నిబంధనలకు విరుద్ధంగా ప్రైవేట్ పాఠశాలలు తమ ఇష్టానుసారంగా వసూలు చేస్తుంటే విద్యాశాఖ అధికారులు ప్రైవేట్ పాఠశాలలకు కొమ్ముకాస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పాఠశాలల ఆవరణలో పాఠ్యపుస్తకాలు భౌతిక దాడులకు కూడా వెనుకాడబోమని హెచ్చరించారు ప్రైవేట్ విద్యా సంస్థల ఆగడాలు మితిమీరుతున్నాయని పలుమార్లు ఫిర్యాదు చేసినప్పటికీ విద్యాశాఖ అధికారులు పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు పాఠశాలల యాజమాన్యం మరియు విద్యాశాఖ అధికారులు తీరు మార్చుకోకపోతే అఖిలపక్ష విద్యార్థి యువజన సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి యువజన సంఘాల నాయకులు టేకుల శ్రావణ్, కొలుగూరి సూర్యకిరణ్, పర్లపల్లి నాగరాజు, కర్ర శ్రీధర్ రెడ్డి, పంజాల రేవంత్, గండు ప్రశాంత్ యాదవ్, ఆలేటి శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.

## గడ్డం కేశవమూర్తికి ఎన్టీఆర్ అవార్డు

**రాష్ట్రమంత్రి సీతక్క చేతుల మీదుగా అవార్డు ప్రధానం**

**ములుగు జిల్లా జై భీమ్ న్యూస్**



సీనియర్ జర్నలిస్ట్, ప్రముఖ రచయిత గడ్డం కేశవమూర్తికి మరో అత్యున్నత పురస్కారం లభించింది. విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు, సంచలన రాజకీయవేత్త, మాజీ ముఖ్యమంత్రి పద్మశ్రీ ఎన్టీ రామారావు స్మారక అవార్డును ఆయన పొందారు. విజయవాడకు చెందిన ఎక్స్ రే సాహిత్య సాంస్కృతిక సేవా సంస్థ స్వర్గీయ ఎన్టీఆర్ జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని ప్రముఖ సినీ నటుడు డాక్టర్ రాజేంద్రప్రసాద్ తో పాటు గడ్డం కేశవమూర్తికి ఈ అవార్డును ప్రధానం చేసింది. గురువారం రోజు ములుగు జిల్లా కేంద్రంలో రాష్ట్ర పంచాయతి రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రి దనసరి సీతక్క చేతుల మీదుగా కేశవమూర్తి ఈ అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయనను మంత్రి శాలువాతో సత్కరించి మెమొంటోతో పాటు ప్రశంసా పత్రాన్ని అందజేశారు.

## డిగ్రీ ఐదవ, ఆరో సెమిస్టర్ ఫలితాలు విడుదల



**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

మే నెల లో నిర్వహించిన కాకతీయ యూనివర్సిటీ డిగ్రీ ఐదవ, అరవ సెమిస్టర్ పలితాలను విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ఆచార్య కే.ప్రతాప్ రెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం తో కలిసి విడుదల చేసినట్టు పరిక్షల నియంత్రణ అధికారి ఆచార్య రాజేందర్ కట్ల ఒక ప్రకటనలో తెలిపారు, డిగ్రీ ఐదవ సెమిస్టర్ లో 50.56 శాతం, డిగ్రీ అరవ సెమిస్టర్ లో 50.16 శాత వచ్చినట్టు, మరిన్ని వివరాలు విశ్వవిద్యాలయ వెబ్ సైట్ లో చూడవచ్చు అని అన్నారు, ఈ కార్యక్రమంలో అదనపు పరిక్షల నియంత్రణ అధికారులు డాక్టర్ ఎం. తిరుమలదేవి, డాక్టర్ పి. వెంకటయ్య, డాక్టర్ బి.ఎస్. ఎల్. సౌజన్య, డాక్టర్ బి. నాగరాజు, డాక్టర్ అసిం ఇక్బాల్, డాక్టర్ పద్మజ, కెమిస్ట్రీ విభాగ అధిపతి ఆచార్య ఎన్. వాసుదేవ రెడ్డి డాక్టర్ వి. మహేందర్, సహాయ రిజిస్ట్రార్ రామా వెంకటేశ్వర్లు, నాయకపు సమ్మయ్య పాల్గొన్నారు.

## డిగ్రీ ప్రవేశాలకు గడువు పొడిగింపు



**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

డిగ్రీ ప్రథమ సంవత్సరం లో చేరేందుకు విద్యార్థినులకు అడ్మిషన్స్ రిజిస్ట్రేషన్ దరఖాస్తు గడువును ఈనెల 28 వ తేదీ వరకు పొడిగించినట్లు తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల, వరంగల్ వెస్ట్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ గోలి శ్రీలత తెలిపారు. కళాశాలలో బి.కామ్.(సిఏ, జనరల్),బి ఎస్సీ(బిజెడ్సి, ఎంజెడ్సి, ఎం పిసి, ఎంసిసి, ఎంఎస్టిసి), బిఏ కోర్సులలో ప్రవేశాలకు అవకాశం ఉందని తెలియజేశారు. ఆసక్తి కలిగినటువంటి విద్యార్థులు ఈ నెల 28వ తేదీ వరకు దోస్తు ద్వారా దరఖాస్తు చేసుకోవాలని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా సూచించారు.

# భూ సేకరణ, పరిహారం చెల్లింపు, వాటి పురోగతిపై కలెక్టర్ సమీక్ష

**హన్మకొండ జిల్లా, జై భీమ్ న్యూస్**

జిల్లా కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో హనుమకొండ జిల్లా పరిధిలో జాతీయ రహదారులు, గౌరవెల్లి ప్రాజెక్ట్ పరిధిలో చేపట్టిన భూ సేకరణ, సంబంధిత రైతులకు పరిహారం చెల్లింపులు, వాటి పురోగతిపై జాతీయ రహదారులు, రెవెన్యూ అధికారులతో గురువారం సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. జాతీయ రహదారి నిర్మాణం కోసం చేపట్టిన భూ సేకరణ ప్రక్రియ, ఇప్పటివరకు ఎంత పరిహారం పెండింగ్ లో ఉంది, ఇప్పటి వరకూ ఎంతమంది రైతులకు పరిహారం అందించారు. భూ సేకరణ, పరిహారం చెల్లింపుల పురోగతి గురించి జిల్లా కలెక్టర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. జాతీయ రహదారి, ప్రాజెక్టులకు భూ సేకరణ ప్రక్రియ పూర్తిచేయాలని, రైతులకు పరిహారం అందించాలన్నారు.

**భూభారతి దరఖాస్తులపై కలెక్టర్ సమీక్ష..**

జిల్లాలో నిర్వహించిన భూభారతి రెవెన్యూ సదస్సుల ద్వారా ఇప్పటివరకు వచ్చిన దరఖాస్తులు, ఆన్లైన్ చేసిన దరఖాస్తులు, ఎన్ని నోటీసులు ఇచ్చారనే అంశాలను జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఆర్డీవోలు, తహసీల్దార్లతో కలెక్టర్ సమీక్షించి వాటి పరిష్కారానికి సంబంధించిన తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి వై. వి. గణేష్, హనుమకొండ, పరకాల ఆర్డీవోలు రాథోడ్ రమేష్, డాక్టర్ నారాయణ, జాతీయ రహదారుల శాఖ అధికారులు, గౌరవెల్లి ప్రాజెక్ట్ అధికారులు, తహసీల్దార్లు పాల్గొన్నారు.



## కేజీ వీల్స్ రోడ్లపై ఉపయోగిస్తే పదివేల జరిమానా

**వర్ధన్నపేట. జై భీమ్ న్యూస్**





వర్ధన్నపేట మండల ట్రాక్టర్ యజమానులకు వర్ధన్నపేట ఎస్సై చందర్ విజ్ఞప్తి చేయడం జరిగింది ట్రాక్టర్ బురద దున్నడానికి కేజీ వీల్స్ వేసుకొని రోడ్లపైన ప్రయాణించినట్లయితే మొదటిసారి పదివేల జరిమానా రెండోసారి పట్టుబడినట్లయితే ఇరవై వేల రూపాయలు జరిమానా మూడోసారి పట్టుబడినట్లైతే ట్రాక్టర్స్ సీజ్ చేసి చర్యలు తీసుకుంటానని వర్ధన్నపేట ఎస్సై బి చందర్ హెచ్చరించడం జరిగింది.

## బిఎస్పి రాష్ట్ర అధ్యక్షులు మంద ప్రభాకర్ ఆదేశాలతో బీఎస్పి వరంగల్ జిల్లా ఇన్చార్జిగా నియామకం జన్ను అనిల్ కుమార్

**జై భీమ్, జూన్ 26 వరంగల్**



గురువారం బహుజన్ సమాజ్ పార్టీ వరంగల్ హనుమకొండ భూపాల్ పల్లి ములుగు జిల్లాల ముఖ్య నాయకుల కార్యకర్తల సమావేశం హనుమకొండ జిల్లాలో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్ను అనిల్ కుమార్ నీ రాష్ట్ర అధ్యక్షులు మంద ప్రభాకర్ ఆదేశాలతో వరంగల్ జిల్లా అధ్యక్షులు బాస్కె నాగరాజు సూచన మేరకు జన్ను అనిల్ కుమార్ గత నాలుగు సంవత్సరాల నుండి బిఎస్పి పార్టీలో అనునిత్యం బహుజన సిద్ధాంతాలతో బహుజన కోసం ప్రతిరోజు బీఎస్పీ పార్టీని ముందుకు తీసుకువెళ్లే బహుజన నాయకుడు జన్ను అనిల్ కుమార్ ని వరంగల్ జిల్లా ఇన్చార్జిగా నియమించడం జరిగింది జన్ను అనిల్ కుమార్ మాట్లాడుతూ బీఎస్పీ పార్టీలో మండల స్థాయి నుండి ఈరోజు వరంగల్ జిల్లా ఇన్చార్జిగా పదవి బాధ్యతలు చేపట్టిన నందుకు చాలా సంతోషం నాయందు నమ్మకం ఉంచి నన్ను ఇన్చార్జిగా నియమించిన రాష్ట్ర అధ్యక్షులు మంద ప్రభాకర్ కు వరంగల్ జిల్లా బస్కే నాగరాజుకు కృతజ్ఞతలు తెలుపుతున్నాను.

## మత్తు పదార్థాలు మూఢనమ్మకాలపై అవగాహన కల్పించిన పోలీసులు



**పాలకుర్తి, జై భీమ్ న్యూస్**

వరంగల్ పోలీస్ కమీషనర్ సన్ ప్రీత్ సింగ్ ఐపీస్ ఆదేశాల మేరకు పాలకుర్తి పోలీస్ స్టేషన్ పరిధిలోని విసునూరు గ్రామంలో పోలీస్ కళా బృందం వారిచే గంజాయి డ్రగ్స్,గుట్కా మత్తు పదార్థాలు వీటి వలన యువత తమ జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారని ఎవరైనా చుట్టుపక్కల గంజాయి అమ్మిన సేవించిన వెంటనే 8712584473 నెంబరుకు సమాచారమందించాలని అదేవిధంగా రోడ్డు ప్రమాదాలు బాల్య వివాహాలు మూడనమ్మకాలపై ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాలకుర్తి సీఐ జానకిరామ్ రెడ్డి ఎస్సై లింగారెడ్డి, సిబ్బంది యాకోబు హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## అన్నపూర్ణ క్యాంటీన్ల పేర్లు మార్పు

**ఇందిర క్యాంటీన్లుగా మారుస్తూ నిర్ణయం**

**హైదరాబాద్,జూన్ 26(జై భీమ్ న్యూస్):**

అన్నపూర్ణ క్యాంటీన్ల పేర్లను ఇందిర క్యాంటీన్లుగా మార్చాలని జిహెచ్ఎంసి నిర్ణయించింది. హైదరాబాద్ నగరంలో కేవలం రూ.5 కే భోజనం పెడుతూ పేదల కడుపు నింపుతున్న అన్నపూర్ణ భోజన కేంద్రాల పేరు మార్చేందుకు జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ కీలక నిర్ణయం తీసుకుంది. అన్నపూర్ణ కేంద్రాలకు ఇందిర క్యాంటీన్లుగా పేరు మార్చేందుకు స్టాండింగ్ కమిటీ ఆమోదం తెలిపింది.భోజన కేంద్రాలలో ఇప్పటి వరకు మధ్యాహ్న భోజనం మాత్రమే పెడుతున్నారు. ఇక నుంచి ఇందిరా క్యాంటీన్లలో 5 రూపాయల భోజనంతో పాటు బ్రేక్ ఫాస్ట్ (టిఫిన్) అందించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. అదే విధంగా భోజన కేంద్రాలకు పర్మనెంట్ ప్లేస్, నిర్మాణాల పునరుద్ధరణ కు కమిటీ ఆమోదం తెలిపింది. ఇక నగరంలో ఉన్న టాయిలెట్లను పే అండ్ యూజ్ పద్ధతిలో నిర్వహించేందుకు జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ ఆమోదించింది. అలాగే హైదరాబాద్ ను బెగ్గర్ ఫ్రీ సిటీగా మార్చేందుకు జీహెచ్ఎంసీ అధికారులు స్పెషల్ డ్రైవ్ చేపట్టారు. సిటీలోని జంక్షన్స్ దగ్గ ఉన్న బెగ్గర్స్ ను గుర్తించి షెల్టర్ హోమ్స్ కు తరలిస్తున్నారు జీహెచ్ఎంసీ అధికారులు. యాచకుల నుంచి వివరాలు తెలుసుకుని వారి కుటుంబ సభ్యులకు అప్పగిస్తున్నారు . నగరంలో పబ్లిక్ ను యాచకులు ఇబ్బందులు పెట్టకుండా ఉండేలా చర్యలు తీసుకుంటున్నారు. పౌరసంఘం అర్బన్ కమ్యూనిటీ డెవలప్‌మెంట్ (యుసిడి) విభాగం గత రెండు మూడు రోజులుగా ఈ ఆపరేషన్‌ను ముమ్మరం చేసింది. ప్రధాన జంక్షన్లు, దేవాలయాలు, మసీదులు, జన సమూహ ప్రాంతాల్లో భిక్షాటన చేస్తున్న వారిని గుర్తించి, వైద్య పరీక్షలు చేసి జిహెచ్ఎంసి షెల్టర్ హోమ్‌లకు తరలిస్తున్నారు.

## బిసి రిజర్వేషన్లు పెంచుకునే హక్కు రాష్ట్రాలదే

**స్థానిక ఎన్నికల్లో 42శాతం రిజర్వేషన్లు అమలు చేయాలి**

**బిజెపి రాజ్యసభ సభ్యుడు ఆర్ కృష్ణయ్య డిమాండ్**

**హైదరాబాద్,జూన్ 26(జై భీమ్ న్యూస్):**

రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలు సెప్టెంబర్ 30వ తేదీ లోపు జరపాలంటూ కోర్టు ఇచ్చిన తీర్పును స్వాగతిస్తున్నామని బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, రాజ్యసభ సభ్యుడు ఆర్ కృష్ణయ్య వెల్లడించారు. గురువారం హైదరాబాద్‌లో బీజేపీ కార్యాలయంలో ఎంపీ ఆర్ కృష్ణయ్య విలేకర్లతో మాట్లాడుతూ.. స్థానిక ఎన్నికలు నిర్వహించడం, బీసీ రిజర్వేషన్లు పెంపుపై రాష్ట్ర ప్రభుత్వాలకే హక్కు ఉందని స్పష్టం చేశారు. సందర్భాన్ని బట్టి 50 శాతం పెంచుకోవచ్చని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిందని గుర్తు చేశారు. వీటి పెంపులో 50 శాతం సీలింగ్‌కు అడ్డు లేదన్నారు. ఆ క్రమంలో రాజ్యాంగపరమైన అవరోధాలు సైతం లేవని తెలిపారు. త్వరగా 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసి.. ఎన్నికలు నిర్వహించాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. అసెంబ్లీలో బీసీ బిల్లుకు అన్ని పార్టీలు ఓకే చెప్పాయని గుర్తు చేశారు. ఈ అంశాన్ని కేంద్రంపైకి నెట్టాల్సిన అవసరం అయితే లేదన్నారు. కేంద్రంపై నెట్టి తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారంటూ రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై మండిపడ్డారు. సర్పంచ్‌లతోపాటు.. అన్ని ఎన్నికలకు ఇది అప్లై అవుతాయన్నారు. తెలంగాణ జాగృతి నేత, ఎమ్మెల్సీ కవిత ఇటీవల తనను కలిసి.. కొన్ని సలహాలు అడిగిందన్నారు. ఆ క్రమంలో తాను బీసీల కోసం కొట్లాడుతున్నానని చెప్పిందని ఆయన గుర్తు చేశారు. అయితే ఈ అంశంపై కొట్లాడాల్సింది కేంద్రంతో కాదని.. రాష్ట్ర ప్రభుత్వంతో అని ఆమెకు తాను వివరించానని చెప్పారు. ప్రజా భరోసా కార్యక్రమంలో ఫీజు రియంబర్స్‌మెంట్ కోసం అధిక సంఖ్యలో విద్యార్థులు వచ్చారన్నారు. ÷ఖజు చెల్లింపు పెండింగ్‌లో ఉండడం వల్ల విద్యార్థులకు కాలేజీలు సర్టిఫికేట్లు ఇవ్వడం లేదని చెప్పారు. ఫీజు బకాయిలు వెంటనే చెల్లించాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. ఫీజు బకాయిలు చెల్లించక పోవడంతో క్లాసులు ఎగ్గొట్టి మరీ విద్యార్థులు ఆందోళనకు దిగుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం రెండు, మూడు విడతలుగా బకాయిలు చెల్లించాలని ఈ సందర్భంగా ప్రభుత్వానికి ఆయన సూచించారు. సొంత భవనాలు లేని ప్రాంతాల్లో కొత్త భవనాలు నిర్మించాలని ప్రభుత్వానికి సూచించారు. స్టడీ సర్కిల్‌లో విద్యా ప్రమాణాలు సైతం పెంచాలని ప్రభుత్వానికి ఎంపీ కృష్ణయ్య డిమాండ్ చేశారు.

## ప్రాజెక్టుల నిర్వహణలో సర్కార్ నిర్లక్ష్యం

**జూరాల రోప్ తెగిపోవడమే నిదర్శనం**

**బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ విమర్శలు**



**హైదరాబాద్,జూన్ 26(జై భీమ్ న్యూస్):**

ప్రాజెక్టుల నిర్వహణ కూడా రాకపోవడం వల్లే జూరాల ప్రమాదంలో పడిందని బిఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ మండిపడ్డారు. జూరాల రోప్ 9వ నంబర్ గేట్ తెగిపోవడం ప్రభుత్వ నిర్లక్షానికి నిదర్శనం అని అన్నారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ప్రతి ఏటా వరద వస్తుందని తెలిసినా స్పిల్ వే వద్ద మెయింటెనెన్స్ పనులు చేయలేదని, మెయింటెనెన్స్ పనులు చేయించడంలో నిర్లప్తత స్పష్టంగా కనిపిస్తోందని కాంగ్రెస్ ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. జూరాలకు వరద ఉధృతి దృష్ట్యా ఇప్పటికైనా ప్రభుత్వం మొద్దునిద్ర వీడాలని సూచించారు. జూరాల ప్రాజెక్టుకు ఎలాంటి నష్టం వాటిల్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కెటిఆర్ కోరారు. జూరాల ప్రాజెక్టులోని 9వ నంబర్ గేట్ రోప్ తెగిపోవడం కాంగ్రెస్ సర్కారు నిర్లక్ష్యానికి నిలువెత్తు నిదర్శనం అని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ఎక్స్ వేదికగా విమర్శించారు. ఒక్క ఇటుక పేర్చడం కూడా చేతకాని ముఖ్యమంత్రికి కనీసం ఉన్న ప్రాజెక్టు నిర్వహణ కూడా రాకపోవడం వల్లే జూరాల ప్రాజెక్టు డేంజర్‌లో పడిందని ఆరోపించారు. ప్రతిఏటా వరద వస్తుందని తెలిసినా స్పిల్ వే వద్ద మెయింటెనెన్స్ పనులు చేయించడంలో రేవంత్ సర్కారు నిర్లిప్తత స్పష్టంగా కనిపిస్తోందని పేర్కొన్నారు. జూరాలకు క్రమంగా వరద ఉధృతి పెరుగుతున్న నేపథ్యంలో ముఖ్యమంత్రి, మంత్రులు ఇప్పటికైనా మొద్దునిద్ర వీడాలని అన్నారు. ఇప్పటికే ఈ ప్రభుత్వ అసమర్థత వల్ల ఎస్.ఎల్.బి.సి టన్నెల్ కుప్పకూలి ఎనిమిది మంది నిండు ప్రాణాలు గాలిలో కలిసిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే పెద్దవాగుకు గండిపడి 16 గ్రామాలు ముంపునకు గురయ్యాయని, వట్టెం పంప్ హౌజ్ మునిగిపోయిందని, సుంకిశాల రిటేనింగ్ వాల్ కుప్పకూలి వందల కోట్ల నష్టం వాటిల్లిందని తెలిపారు. ఇప్పుడు జూరాల 9వ నంబర్ గేట్ రోప్ తెగిపోవడంతోపాటు ఇతర గేట్ల రోప్‌లు బలహీనంగా ఉండటం ప్రాజెక్టును ప్రమాదంలోకి నెట్టిందని చెప్పారు. ప్రభుత్వం వెంటనే దిగువ ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయడంతోపాటు ఎగువ నుంచి పెరుగుతున్న ఇన్ ఎ÷-లోను ఎప్పటికప్పుడు అంచనా వేస్తూ పకడ్బందీగా వ్యవహరించాలని తెలిపారు. జూరాల ప్రాజెక్టుకు ఎలాంటి నష్టం వాటిల్లకుండా జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు.

## బహిరంగంగా మద్యం సేవిస్తున్న వ్యక్తులపై కేసు నమోదు చేసిన సుబేదారి పోలీసులు



**హనుమకొండ, జై భీమ్ న్యూస్**

హనుమకొండ సుబేదారి పరిధిలోని వడ్డేపల్లి ఏరియాలో బహిరంగ మద్యం సేవిస్తున్న 11 మంది యువకులను సుబేదారి ఇన్స్పెక్టర్ రంజిత్ కుమార్ ఆధ్వర్యంలో పట్టుకొని కేసు నమోదు చేయడం జరిగింది. ప్రజలకు ఇబ్బంది కలిగించే వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడితే ఎంతటి వారైనా కఠిన చర్యలు తీసుకుంటానని హెచ్చరించడం జరిగింది.

## మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా డ్రాయింగ్ పోటీలు నిర్వహించిన వర్ధన్నపేట పోలీసులు



**వర్ధన్నపేట జై భీమ్ న్యూస్**

మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా వర్ధన్నపేట అంబేద్కర్ సెంటర్ వద్ద నుండి బస్ స్టాప్ వరకు ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ ర్యాలీలో వర్ధన్నపేట మైనారిటీ స్కూల్ పిల్లలు కాలేజీ విద్యార్థులు ఆటో డ్రైవర్స్ పాల్గొన్నారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వర్ధన్నపేట సీఐ శ్రీనివాస్ పాల్గొని యువత మత్తు పదార్థాల వల్ల చెడు దారి పడుతున్నారని తమ బంగారు జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారాని ఎవరైనా మత్తు పదార్థాలు అమ్మిన కొనుగోలు చేసిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. సందర్భంగా మైనారిటీ స్కూల్ మరియు కాలేజీలో వ్యాసరచన డ్రాయింగ్ పోటీలు నిర్వహించి బహుమతులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట సీఐ శ్రీనివాస్ ఎస్ఐ లు బి చందర్. ఎం రాజు సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## నిజామాబాద్ పసుపుబోర్డు రైతులకు గర్వకారణం

**నిజామాబాద్ పర్యటనలో కిషన్ రెడ్డి వెల్లడి**

**నిజామాబాద్,జూన్26(జై భీమ్ న్యూస్):**

నిజామాబాద్ ప్రాంత రైతులకు పసుపు బోర్డు బహుమతి అని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. నిజామాబాద్‌లో పర్యటిస్తున్న ఆయన.. మీడియా సమావేశంలో మాట్లాడారు. పసుపు బోర్డు కార్యాలయాన్ని కేంద్ర హోం మంత్రి అమిత్ షా ప్రారంభిస్తారని చెప్పారు. ప్రారంభోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తామని పేర్కొన్నారు. సీఎం రేవంత్‌రెడ్డికి చిత్తశుద్ధి ఉంటే ఫోన్‌ట్యాపింగ్ కేసును సీబీఐతో దర్యాప్తు చేయించాలని డిమాండ్ చేశారు. పసుపు బోర్డు ఏర్పాటు నిజామాబాద్ ప్రజలు గర్వించాల్సిన సమయం అని బిజెపి కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా పసుపు బోర్డు లోగోను ఆవిష్కరించారు. 29న పసుపు బోర్డు ఆఫీస్ ను హోం మంత్రి అమిత్ షా ప్రారంభిస్తారని, పలు రాష్ట్రాలు కోరినా కేంద్రం నిజామాబాద్ కే బోర్డు కేటాయించిందని అన్నారు. ఫోన్ ట్యాపింగ్ పై సిబిఐతో విచారణ జరిపించాలని, ట్యాపింగ్ చేసింది పోలీసులే కాబట్టి సిబిఐ కి అప్పగించాలని డిమాండ్ చేశారు. బిఆర్ఎస్ తో సిఎం రేవంత్ రెడ్డి కుమ్మక్కు కాలేదని నిరూపించుకోవాలని సవాల్ విసిరారు. పోలీసులపై పోలీసులే దర్యాప్తు జరిపే పరిస్థితి వచ్చిందని కిషన్ రెడ్డి విమర్శించారు.

జై భీమ్ POWER OF PEOPLE Jai Bheem






# ఎన్టీఆర్ చేతిలో మురుగ ది లార్డ్ బుక్

యంగ్ టైగర్ ఎన్టీఆర్ ప్రస్తుతం వరుస సినిమాలతో బిజీగా గడుపుతున్న విషయం తెలిసిందే. ఇప్పటికే ప్రశాంత్ నీల్‌తో డ్రాగన్ అనే ప్రాజెక్ట్ చేస్తున్న తారక్ బాలీవుడ్ నుంచి వార్ 2 ని విడుదలకు సిద్ధం చేశాడు. ఈ చిత్రం ఆగష్టు 14న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సందర్భంగా ప్రమోషన్స్ కోసం ముంబై నుంచి హైదరాబాద్‌కు రాకపోకలు సాగిస్తున్నారు. అయితే తాజాగా ఎన్టీఆర్ ఎయిర్‌పోర్ట్ నుంచి వెళుతుండగా.. ఆయన చేతిలో ఉన్న ఒక పుస్తకం ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఎయిర్‌పోర్ట్ నుంచి తారక్ వెళుతుంటే అతడి చేతిలో ఆనంద్ బాలసుబ్రహ్మణ్యం రచించిన 'మురుగ: ది లార్డ్ ఆఫ్ వార్, ది గాడ్ ఆఫ్ విస్డమ్ అనే పుస్తకం కనిపించింది. తారక్ తన తదుపరి చిత్రం త్రివిక్రమ్‌తో చేయబోతున్న విషయం తెలిసిందే. ఈ సినిమా మైథాలజీ బ్యాక్‌డ్రాప్‌లో రానుండగా.. మురుగన్ కథతో రాబోతుంది. దీంతో ఈ సుబ్రహ్మణ్యుడి గురించి తెలుసుకుంటున్నాడు తారక్. కాగా ఇందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం వైరల్‌గా మారింది.

# శరవేగంగా పెద్ది షూటింగ్

**త్వరలో జాయిన్ కానున్న జాన్వీ**

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్, దర్శకుడు బుచ్చిబాబు కాంబోలో వస్తున్న సినిమా పెద్ది. మైత్రీ మూవీ మేకర్స్ గర్వంగా సమర్పించగా సుకుమార్ రైటింగ్స్ తో కలిసి వృద్ధి సినిమాస్ బ్యానర్ పై సతీష్ కిలారు నిర్మిస్తున్నారు. స్పోర్ట్స్ ప్రధాన అంశంగా తెరకెక్కుతున్న ఈ సినిమాను బుచ్చి బాబు భారీ స్థాయిలో తెరకెక్కిస్తున్నాడు. రామ్ చరణ్ సరసన బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ ను హీరోయిన్ గా నటిస్తోంది. ఆ మధ్య రిలీజ్ చేసిన పెద్ది ఫస్ట్ గ్లిమ్స్ ఎంతటి సెన్సేషన్ క్రియేట్ చేసిందో చెప్పక్కర్లేదు. మరోవైపు ఈ సినిమా షూటింగ్ ను చక చక చేసేస్తున్నారు. కొంత కాలంగా హైదరాబాద్ లోని రామోజీ ఫిల్మ్ సిటీలో భారీ సెట్స్ మధ్య యాక్షన్ సీన్స్ ఫినిష్ చేసారు. అలాగే టాకీ పోర్షన్ సీన్స్ కూడా చేస్తున్నారు. హీరోయిన్ జాన్వీ కపూర్ జూలై 12న పెద్ది షూటింగ్‌లో తిరిగి జాయిన్ కానుంది. ఆ సమయంలో జాన్వీపై కొన్ని కీలకమైన రొమాంటిక్ సన్నివేశాలు మరియు రెండు పాటలను షూట్ చేయబోతున్నారు. ఇంకా దాదాపు 40 రోజుల చిత్రీకరణ మిగిలి ఉంది. హైదరాబాద్ లో షూటింగ్ ముగించి ఈ నెలాఖరు నుంచి డిల్లీలో షూటింగ్ చేసేందుకు షెడ్యుల్ ఎ÷-లాన్ చేసారు. దాదాపు ఓ ఒక వారం పాటు అక్కడ కీలక సీన్స్ తీయబోతున్నారు. ఎట్టి పరిస్థితుల్లోను ఆర్సీ 16కి సంబంధించిన వర్క్ మొత్తం ఆగస్టు లోపు ఫినిష్ చేయాలని టా÷-గ్గ్÷ట్‌గా పెట్టుకున్నారట. ఏ ఆర్ రెహమాన్ సంగీతం అందిస్తున్న పెద్ది 2026 మార్చి 27 వరల్డ్ వైడ్ గా రిలీజ్ కాబోతుంది.

# సరైన భాగస్వామి కోసం వెయిటింగ్

**ప్రస్తుతానికి ఒంటరినే అంటున్న దంగల్ బ్యూటీ**

నటుడు విజయ్ వర్మ, 'దంగల్' బ్యూటీ ఫాతిమా సనాషేక్ డేటింగ్‌లో ఉన్నారంటూ గత కొన్ని రోజుల నుంచి వార్తలు వస్తోన్న విషయం తెలిసిందే. దీనిపై తాజాగా ఫాతిమా పరోక్షంగా స్పందించారు. తాను ఇంకా సరైన భాగస్వామిని పొందలేదని, సింగిల్‌గానే ఉన్నట్లు చెప్పారు. ఆర్.మాధవన్, ఫాతిమా సనాషేక్ నటించిన చిత్రం 'ఆప్ జైసా కోయి' వివేక్ సోని దర్శకత్వంలో ప్రేమకథగా రూపొందింది. ఈ సినిమా ట్రైలర్ విడుదల కార్యక్రమం ఇటీవల ముంబయిలో జరిగింది. ఇందులో పాల్గొన్న ఆమె ప్రేమ, రొమాన్స్ గురించి తన అభిప్రాయాన్ని పంచుకున్నారు. 'ఒకరినొకరు గౌరవించుకోవడం.. ఇష్టాయిష్టాలను పంచుకోవడంలోనే నిజమైన ప్రేమ దాగి ఉంటుంది. అదే విధంగా కొన్ని విషయాల్లో సర్దుకుపోవాల్సి ఉంటుంది. అలా చేసినప్పుడే బంధాలనేవి సజావుగా సాగుతాయి' అని ఆమె చెప్పారు. దీనిపై ఓ విలేకరి స్పందిస్తూ.. 'వ్యక్తిగత జీవితంలో మీ భాగస్వామిని కనుగొన్నారా?' అని ప్రశ్నించగా.. 'ఇంకా అలాంటి వ్యక్తి నా జీవితంలోకి రాలేదు. నిజం చెప్పాలంటే, మన ఇష్టాలను అర్థం చేసుకొని మనకు గౌరవం ఇచ్చేవారు కేవలం సినిమాల్లోనే ఉంటారు' అని ఆమె బదులిచ్చారు. 'ఆప్ జైసా కోయి' సినిమా కోసం వర్క్ చేయడంపై మాట్లాడుతూ.. 'ఇదొక విభిన్నమైన ప్రేమకథా చిత్రం. దర్శకుడు చెప్పిన కథ నచ్చడంతో వెంటనే ఓకే చెప్పేశా. ఇలాంటి పాత్రను నేను ఎప్పుడూ పోషించలేదు. నా పాత్రలో ఎన్నో కోణాలు ఉంటాయి. మాధవన్ లాంటి గొప్ప నటుడితో స్క్రీన్ షేర్ చేసుకునే అవకాశం వస్తే ఎవరు మాత్రం అంగీకరించరు' అని బదులిచ్చారు. నెట్‌ఫ్లిక్స్ వేదికగా జులై 11న ఇది విడుదల కానుంది. హైదరాబాద్‌కు చెందిన విజయ్ వర్మ ప్రస్తుతం బాలీవుడ్‌లో నటుడిగా రాణిస్తున్నారు. సినిమాలు, వెబ్ సిరీస్‌లు చేస్తున్నారు. 'లస్ట్ స్టోరీస్ 2' సమయంలో తమన్నాతో ఆయన ప్రేమలో పడిన విషయం తెలిసిందే. వ్యక్తిగత కారణాలరీత్యా వీరిద్దరూ విడిపోయినట్లు ఇటీవల కథనాలు వెలువడ్డాయి. ఈ క్రమంలోనే తన తదుపరి ప్రాజెక్ట్ 'ఉల్ జలూల్ ఇష్క్' నటి ఫాతిమా సనాషేక్‌తో ఆయన డేటింగ్‌లో ఉన్నారంటూ కొన్ని రోజుల నుంచి వార్తలు వస్తున్నాయి. వీరిద్దరూ కలిసి ఓ రెస్టరంట్ వద్ద కనిపించడంతో ఈ వార్తలు తెర పైకి వచ్చాయి.

